


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 28 జూలై 2025

పేజీలు - 10

- జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం
- రూ.4,500 కోట్లతో మొదటి దశ పనులు
- 2026 జనవరి నాటికి తొలి దశ పనులు ప్రారంభం
- ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని సర్కార్ ఆదేశం
- 2029 ఏప్రిల్ నాటికి ఉత్పత్తి ప్రారంభం

# కడప స్టీల్‌కు గ్రీన్‌సిగ్నల్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాయలసీమ ప్రజలను ఊరిస్తున్న కడప జిల్లా స్టీల్‌ప్లాంట్ స్థాపనకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జమ్మలమడుగు నియోజక వర్గంలోని సున్నపురాళ్లపల్లెలో ప్లాంట్ ఏర్పాటుపై జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. దీంతో రూ.4,500 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ తొలి దశ పనులు ప్రారంభం కానున్నాయి. రూ.16,3 50 కోట్లతో రెండో దశ పనులు పూర్తి చేయనున్నారు.

వార్త 2వ పేజీలో

## కడప దాహార్తికి... రూ.వెయ్యి కోట్లు

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- సీఎం చంద్రబాబు హామీని నెరవేరుస్తాం
- ఇప్పటికే కడపలో ఎమ్మెల్యే బుగ్గవంక ప్రక్షాళన చేశారు
- గత ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ప్రజలు తేడా గమనిస్తున్నారు



**కడప రూరల్ - మేజర్‌న్యూస్ :** గాలేరు-నగరి నుంచి నీటిని తీసుకొచ్చి కడప న గర దాహార్తిని తీర్చేందుకు రూ.వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్యాచరణ రూపొం దించామని, సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీకి అనుగుణంగా పనిచేస్తామని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆదివారం కడప నగ రంలోని 35వ డివిజన్, పెద్ద దర్గా నకాష్ ఎంట్రన్స్ ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ మన ప్రభుత్వం కార్యక్రమం ..మిగతా 2పేజీలో

## పల్లె రోడ్లకు... దశతిరిగినట్లే...!

- మెరుగైన బీటీ రోడ్డు నిర్మాణం
- 1.55 కోట్లతో టంగుటూరు రోడ్డుకు మోక్షం
- ఎమ్మెల్యే వరద సహకారం



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** వాహనదారులు ప్రజలకుకుదూరాన్ని తగ్గించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన బీటీ రోడ్ల నిర్మాణానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నాంది పలుకుతోంది గ్రావెల్ మట్టిరోడ్డు స్థానంలో తార రోడ్ల నిర్మాణం జరుగుతోంది ఈ రోడ్ల నిర్మాణం చుట్టుపక్కల గ్రామాలను తిరిగి వెళ్లకుండా గమ్యాన్ని దగ్గర చేస్తుంది ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సహకారంతో ఒక ప్రాంతం నుంచి వేరే గ్రామాలకు వెళ్లేందుకురోడ్ల నిర్మాణానికి మోక్షం లభిస్తుంది అయ్యవారిపల్లె-గాదె గూడూరు రోడ్డు నుండి టంగుటూరు రోడ్డుకు పంచాయతిరాజ్ శాఖ1.55 కోట్ల

## కూటమిలో బీజేపీ ... భాగస్వామి మాత్రమే

- రాష్ట్రంలో నడుస్తుంది బీజేపీ ప్రభుత్వమే!
- ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ హాట్ కామెంట్స్
- వచ్చే ఎన్నికల్లో సొంతంగా జెండా ఎగురవేస్తాం
- కలిసి కట్టుగా పనిచేసి లక్ష్యాన్ని సాధించాలి క్యాడర్‌కు దిశానిర్దేశం
- తిరుమల తొలి గడప కడప జిల్లాను రాష్ట్ర పర్యటన మొదటగా ఎన్నుకున్నాను



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** కూటమిలో భారతీయ జనతా పార్టీ భాగస్వామి మాత్రమేనని, ప్రభుత్వం నిర్వహించేది మొత్తం టీడీపీనే అందుకే వ చ్చే ఎన్నికల నాటికి సొంత బలంపై ఎదిగేందుకు కృషి చేస్తున్నామని బీజేపీ రా ష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాట్ కామెంట్స్ చేశారు. సారధ్యం పేరుతో బీజేపీ అధ్యక్షుడు రాష్ట్ర పర్యటనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఆది వారం కడప నుంచి పర్యటన ప్రారంభించారు. కడపలో ఛాయి పే చర్చా కార్యక్రమంతోపాటు పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కడపలో వై జక్షన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదిత్య కళ్యాణ మండపంలో బీజేపీ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. తిరుమల తొలి గడప కడప జిల్లాను నా రాష్ట్ర పర్యటన మొదటగా ఎన్నుకున్నానని, తెలుగు భాషకు వెలుగులు తీసుకొచ్చిన కడప ను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. వేలాది కీర్తనలు రాసిన తాళ్ళపాక అన్నమాచార్యులు, .మిగతా 2పేజీలో

## అన్నదాత... దుఃఖీభవ

- అదిగో ఇదిగో అంటూ కాలం వెళ్లదీస్తున్న సర్కార్
- రైతు సంక్షేమాన్ని పూర్తిగా గాలి వదిలేసిన సర్కార్
- వర్షాలు లేక గిట్టుబాటు దక్కగా అల్లాడిపోతున్నా రైతాంగం

3లో



## బద్వేల్ ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉంది!

బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు

3లో



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం
28 జూలై 2025

# కడప దాహార్తికి రూ.వెయ్యి కోట్లు

(మొదటి పేజీ తరువాయి)



ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలో గత ఎమ్మెల్యే అంజద్‌బాషా ప్రజా సమస్యలు పట్టించుకోలేదు. మాధవి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాక గల్లి గల్లికి వెల్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆమె పనిచేస్తోంది. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కడప నగరంలో తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే కేసీ కాలువను శుభ్రం చేసి, బుగ్గ వంకను ప్రక్షాళన చేసి కడప నగర వాసులకి దోమల బెడద లేకుండా ఎమ్మెల్యే శ్రద్ధ చూపారని చెప్పారు. ఇరిగేషన్ శాఖ నుంచి కడప నియోజక వర్గ సమస్యల కోసం సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. దొంగ ఓట్ల మంత్రి పెద్ది రెడ్డి.. గత ప్రభుత్వంలో ఏ మంత్రిత్వ శాఖ చేశారో తెలియదు కానీ తిరుపతి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లతో దొంగ ఓట్ల మంత్రిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు పొందారు. సీఎం సభకు జనాలను రప్పించినట్లు దొంగ ఓటర్లను తిరుపతి ఉప ఎన్నికలకు రప్పించారు. గాలేరు-నగరిని, హంద్రీ-నీవాకు అనుసంధానం చేస్తామని చెప్పి రూ.వందల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా పరిహారం చెల్లించలేదు. పర్యావరణ శాఖ మంత్రిగా ఉండి కూడా మూడు రిజర్వార్లు సంబంధించి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ తీసుకోలేదు. పర్యావరణ అనుమతులు లేవని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 75 కోట్ల రూపాయల జరిమానా విధించిందని మంత్రి నిమ్మల తెలిపారు. జగన్ ఇరిగేషన్ లోనే 18 వేల కోట్లు అప్పులు పెట్టిపోయాడు. ఖజానా ఖాళీ అయినా, గత ప్రభుత్వంలో చేసిన అప్పులు తీర్చుకుంటూ, ఇరిగేషన్ లో అభివృద్ధి పనులు చేస్తున్నాం. సముద్రంలోకి వృధాగా పోయే 200 టీఎంసీలను రాయలసీమకు తరలించడానికే పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్ ప్రతిపాదించాం. రాయలసీమ సస్యశ్యామలం అయితే, తన ఫ్యాక్షన్ రాజకీయాలు చేయడానికి సాధ్యంకాదు అనే, జగన్ పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ ను వ్యతిరేకిస్తున్నాడు. ఢిల్లీ లిక్కర్ స్కాంకు మించి ఏపీలో లిక్కర్ స్కాం జరిగింది. నాసిరకం మద్యాన్ని గత ప్రభుత్వ హయాంలో సరఫరా చేశారని ప్రజలు అనేక సందర్భాల్లో చెప్పారు. జంగారెడ్డి గూడెంలో గత ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం వల్ల 25 మంది చనిపోయారు. వైసీపీ నేతల పాపాలు తవ్వుతున్నకొద్ది వెలుగు చూస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని చంద్రబాబు పని చేస్తుంటే, వైసీపీ నేతలు తీరు మార్చుకోకుండా విధ్వంసం చేసేలా రెచ్చగొడుతున్నారు. మానవత్వంలేని జగన్‌కు ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత లేదు. తలరాతలను మార్చే చంద్ర బాబు కావాలో, తలకాయలు తొక్కించుకుంటూ వెళ్లే జగన్ కావాలో ప్రజ లు తేల్చుకోవాలన్నారు. అనంతరం బుగ్గవంక పరిహవాహక ప్రాంతాల్లోని అల్మాస్‌పేట బ్రిడ్జి పరిసరాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీని వాసరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, కడప క్రికెట్ చైర్మన్ రెడ్డెప్పగారి శ్రావణ్ రాజ్ రెడ్డి, మన్సూర్ అలీ ఖాన్ కడప సిటీ వైస్ ప్రెసిడెంట్, డివిజన్ ఇంచార్జ్‌లు రాఘవ బైరకూరు (35 డివిజన్), షేక్ జావిద్ భాషా (34 డివిజన్), షేక్ వాజిద్ భాష (35 సెక్రటరీ), బూత్ ఇం చార్జి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె రోడ్లకు దశతిరిగినట్లే...!

(మొదటి పేజీ తరువాయి)

నిధులు మంజూరు చేసింది ఈ నిధులతో టంగుటూరు గ్రామం వరకు 2.275 కిలోమీటర్ల మేర గ్రావెల్ రోడ్డు స్థానంలో తారు రోడ్డు వేశారు ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఈ ప్రాంతం లోని గ్రామాలకు టంగుటూరుమీదుగా కడప-కర్నూల్ జాతీయ రహదారికి దగ్గరవుతుంది మండల కేంద్రమైన రాజుపాళెం మీదుగా అయ్యవారిపల్లి టంగుటూరు చుట్టూ తిరిగి వెళ్ళకుండా వెంగళాయపల్లె మీదుగా అయ్యవారిపల్లె టంగుటూరు కు వెళ్లేందుకు ఈ తారు రోడ్డు నిర్మాణంతో దగ్గరవుతుంది సుమారుగా మూడు కిలోమీటర్లు దగ్గర దారి అవుతుంది అదేవిధంగా వెంగళాయపల్లె- అయ్యవారిపల్లికి వెళ్లే రోడ్డు గుంతలు ఏర్పడి వాహనదారులు రైతులకు ఇబ్బందిగా మారింది ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి రోడ్డుఅభివృద్ధిచేస్తే టంగుటూరు మీదుగా వివిధ ప్రాంతాలు గ్రామాలకు వెళ్లేందుకు మార్గంసుగమం అవుతుంది.

# స్టీల్‌ప్లాంట్‌కు గ్రీన్‌సిగ్నల్

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** రాయలసీమ ప్రజలను ఊరిస్తున్న కడప జిల్లా స్టీల్‌ప్లాంట్ స్థాపనకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జమ్మలమడుగు నియోజక వర్గంలోని సున్నపురాళ్లపల్లెలో ప్లాంట్ ఏర్పాటుపై జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. దీంతో రూ.4,500 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ తొలి దశ పనులు ప్రారంభం కానున్నాయి. రూ.16,3 50 కోట్లతో రెండో దశ పనులు పూర్తి చేయనున్నారు. ఈ ప్లాంట్ కోసం సంస్థకు ఎకరా రూ. 5 లక్షల చొప్పున ప్రభుత్వం సున్నపురాళ్లపల్లెలో 1,100 ఎకరాలు కేటాయించింది. 2026 జనవరి నాటికి తొలి దశ పనులు ప్రారంభించి, ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. 2029 ఏప్రిల్ నాటికి ఉత్పత్తి ప్రారంభించాలని ఆదేశించింది. 2031 జనవరి నాటికి రెండో దశ పనులు మొదలు పెట్టి.. 2034 ఏప్రిల్ నాటికి స్టీల్‌ప్లాంట్ రెండో దశ ఉత్పత్తి ప్రారంభించాలని స్పష్టం చేసింది. గతంలోనే ప్లాంటుకు భూమిపూజ జరిగినా.. వివిధ కారణాలతో ఆలస్యమవుతూ వచ్చింది. ఇటీవల కూటమి ప్రభుత్వం రాకతో పరిశ్రమ నిర్మాణానికి సన్నాహాలు ముమ్మరమయ్యాయి. ఇప్పటికే సున్నపురాళ్లపల్లెలో ప్రభుత్వ అధికారులు, జేఎస్ డబ్ల్యూ సంస్థ ప్రతినిధులు సర్వే నిర్వహించారు. కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. త్వరలోనే స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబునాయుడు ఇటీవల జిల్లా పర్యటనలో ఇచ్చిన హామీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమి టెడ్ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.4,500 కోట్ల పెట్టు బడితో మొదటిదశ, రూ.16,350 కోట్లతో రెండో దశ పనులు చేపట్టే ప్రతి పాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదించింది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాం ట్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలిస్తూ, ప్యాకేజీని విస్తరిస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్, నీటి కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన చర్య లకి ఆమోదించింది. సున్నపురాళ్ల పల్లె పరిధిలో ఎకరా రూ. 5 లక్షల చొప్పున 1100 ఎకరాల భూములని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. జనవరి 2026 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు ప్రారంభించాలని నిర్దేశించింది ఏపీ ప్రభు త్వం. ఏప్రిల్ 2029 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రా రంభించాలని దిశానిర్దేశం చేసింది. జనవరి 2031 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు ప్రారంభిస్తామని ప్రతిపాదనల్లో తెలిపింది జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ సంస్థ. ఏప్రిల్ 2034 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభిస్తామని జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రతిపాదించింది. ఫ్యాక్టరీ ఏర్పా టు కోసం ఇచ్చిన ప్రతిపాదలనలను ఆమోదిస్తూ ఆదేశాలిచ్చింది ఏపీ ప్రభుత్వం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సంస్థకు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ ప్రకారం ప్రో త్సాహకాలు ఇవ్వాలని తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్, జలవనరులు, పరిశ్రమలు, రెవెన్యూ, ఆర్థిక శాఖ అధికారులని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీఐఐసీ వీసీ అండ్ చైర్మన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్‌కు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి వై.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

**గతంలోనూ ఆశలు రేపి..చివరకు..**

వాస్తవానికి ఏపీ విభజన చట్టం అమలుకు కట్టుబడి ఉన్నామని కేంద్రం చెబుతోంది. 2025-26 బడ్జెట్‌లో ఆమేరకు సానుకూల సంకేతాలు ఇచ్చింది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేలకోట్ల రుణ సదుపాయం కల్పించడం, పోలవరం నిర్మాణానికి పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇస్తామని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారు. అయితే ఈ చట్టంలో కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని దాటవేశారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు పరిశ్రమపై దాగుడుమూతలు ఆడుతూ వచ్చాయి. కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే బీజం పడింది. 10 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించేలా 2007 జూన్ 10న జమ్మలమడుగు వద్ద 10,670 ఎకరాల్లో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అయితే అనుకోని విధంగా వైఎస్ మరణించడం, అక్రమ మైనింగ్ వ్యవహారంలో గాలి జనార్ధన్ రెడ్డి అరెస్ట్ కావడంతో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. 2018 డిసెంబర్ 27న అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వమే ఫ్యాక్టరీ నిర్మిస్తుందని చెబుతూ మైలవరం మండలం కంబాలదిన్నెలో ఫ్యాక్టరీకి శంఖుస్థాపనచేశారు. కానీ అడుగు ముందుకు పడలేదు. ఆతరువాత అధికారంలోకి వచ్చిన వైయస్.జగన్ ఈఫ్యాక్టరీ నిర్మాణానికి ముచ్చటగా మూడుసార్లు శంకుస్థాపన చేశారు. చివరగా జెఎస్‌డబ్ల్యు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ముందుకు వచ్చింది. జెఎస్ డబ్ల్యు ఛైర్మెన్ జిందాల్ తో కలిసి 2023 ఫిబ్రవరి 15న జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె - పెద్ద దండ్లూరు గ్రామాల మధ్య శంఖుస్థాపన చేశారు. రూ.8800 కోట్లతో చేపట్టే ఈ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో భాగంగా రూ.3300 కోట్లతో తొలివిడత పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా జెఎస్‌డబ్ల్యు గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ ప్రకటించారు. ఆ సంస్థకు చెందిన జపాన్ ప్రతినిధి బృందం పరిశ్రమ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించింది. 2024 ఏడాది జనవరి నుంచే ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తామని, నిర్దిష్ట గడువు లోపు మొదటి దశ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని సజ్జన్ జిందాల్ ప్రకటించారు. కానీ నేటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదు. ప్రస్తుతం సున్నపురాళ్లపల్లెలో ప్లాంట్ ఏర్పాటుపై జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో రూ.4,500 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ తొలిదశపనులు ప్రారంభం కానున్నాయి. రూ.16,350 కోట్లతో రెండో దశ పనులు పూర్తి చేయనున్నారు.

# కూటమిలో బీజేపీ భాగస్వామి మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా కవి యోగి వేమన, తెలుగును ప్రపంచానికి తెలిసేలా కృషి చేసిన సిపి బ్రౌన్ వంటి మహనీయులు నడయాడిన గడ్డ కడప అని కొనియాడారు. కడప సాహిత్య, చారిత్రక నేపథ్యమే కాక రాజకీయంగా కూడా ప్రాధాన్యత ఉన్న ప్రాంతమని, అందుకే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రాజకీయ ప్రస్థానం మొదలుకు కడపను ఎంచుకున్నానని, ఇక్కడ నుంచే సారధ్యం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సారధ్యం అంటే.. ప్రతి బిజెపి కార్యకర్త సారథ్యంలో బీజేపి సారధ్యం కావడమే లక్ష్యమని, ప్రతి వ్యక్తికి బీజేపీ దేశం కోసం చేసిన ప్రతి విషయాన్ని చేరేలా కార్యకర్త పార్టీ చేయాలన్నారు. నరేంద్ర మోడీ లక్ష్యం ఒక వ్యక్తి జీవితంలో అవసరమైన ప్రతి ఒక్కటే అందించటం, ప్రతి గ్రామానికి రెండు మూడు కోట్లతో నిధులు సమకూర్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలోను బీజేపీ జెండా ఎగరెయ్యాలనే తపనతో పనిచేసిన కార్యకర్తల వల్లనే నేడు బీజేపీ అధికారంలో ఉందన్నారు. కలిసి కట్టుగా కార్యకర్తలు పనిచేస్తూ ముందుకు సాగాలని చెప్పారు. కలిసి కట్టుకుగా పనిచేస్తూనే బీజేపీ బలోపేతం దిశగా కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేయాలని అన్నారు. కార్యకర్తలు జనసేన, తెలుగు దేశంతో కలిసి పనిచేయాలన్నారు. సాధారణ కార్యకర్తను గుర్తించి పదవులు కట్టబెట్టిన పార్టీ బీజేపీ అని, చిన్న కార్యకర్త అయిన నన్ను రాష్ట్ర అధ్యక్షుణ్ణి చేసిందని, బీజేపీ జాతీయ పార్టీ అజెండాతో పాటు, ప్రత్యేక అజెండాతో ముందుకు వెళ్తామని చెప్పారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగుర వేయాలని, బిజెపిలో ప్రజా నాయకులను తయారు చేసే విధంగా ముందుకు వెళతామని, అందరం కలిసి బీజేపీ కి వైభవాన్ని పెంచేలా పని చేయాలని సూచించారు. రాయలసీమ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, కొప్పర్తి పారిశ్రామిక వాడకు వంద కోట్లు, బెంగుళూరు అమరావతి ఎక్స్ప్రెస్ హైవే...అనేక హైవేలు రాయలసీమ మీదుగా వెళుతున్నాయని, కడప విమానాశ్రయాన్ని అభివృద్ధి, రైల్వే లైన్ల ఏర్పాటు వంటి మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ తదితరులు పాల్గొన్నారు.

**చాయి పే చర్చా కార్యక్రమంలో మాధవ్..**



ప్రతి కార్యకర్తను పలకరించి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నారు. ఆదివారం ఉదయం కడపలోని వాయుపుత్ర టీ స్టాల్ వద్ద చాయి పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు, పార్టీ నాయకులతో మాట్లాడి జిల్లాలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు ఆయనను సన్మానించారు. పార్టీ బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని తిరుమల తిరుపతి తొలి గడప కడప నుంచి తన పర్యటనకు శ్రీకారం చుడుతున్నానని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు చాలామంది రైతుల ఖాతాలో పడలేదని గత ప్రభుత్వం వైఫల్యం వల్ల కాస్త ఆలస్యమైందని తెలిపారు. త్వరలోనే సుఖీభవ డబ్బులను కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు.



# అధిక ధరలు అమ్ముతున్న యూరియా పాస్పేట్ డీలర్లపై చర్యలు తీసుకోవాలి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణం నందు రైతులకు 250/- రూలకు యూరియా,ఫాస్పేట్ ఇవ్వవలసి ఉండగా రూ.450లు అధిక ధరలతో అమ్ముతున్నారని, రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతున్న డీలర్ల పైన వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవలసినదిగా అగ్రికల్చర్ అధికారులను కోరినట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు తెలిపారు. జిల్లా అగ్రికల్చర్ (డిఏఓ) వెంటనే స్పందించి విచారణ చేపట్టి ధరల పట్టికను ఏర్పాటు చేసి అధిక ధరలు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలని తెలుపగా, అందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు ముత్యాల ప్రసాదరావు తెలిపారు.డీలర్లపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి రైతులకు ప్రభుత్వ ధర ప్రకారమే యూరియా. పాస్పెట్ ఇచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# బద్వేల్ ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉంది!

**బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** లిక్కర్ స్కాంలో వేల కోట్ల అవినీతికి జగన్ పాల్పడ్డారని, జగన్ అరెస్టుకు ముహూర్తం దగ్గర పడిందని బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ జిల్లా పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే అది నారాయణ రెడ్డి ఆదివారం కడపలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ లేకపోతే, అన్నివిధాలుగా సహకారం ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వం స్థిరంగా ఉండే పరిస్థితి కాదని తెలిపారు. కూటమిలో ప్రభుత్వ కార్యక్రమాల్లో బీజేపీకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సారథ్యంలో కూటమిలో బీజేపీకి తగిన ప్రాధాన్యం దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. కడప జిల్లాలో బద్వేల్ ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నిక వస్తే బీజేపీని గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి. ఏ ఉపఎన్నిక వచ్చినా కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి గెలిచేలా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపడాలని, బీజేపీ వాటా బీజేపీకి ఇవ్వాలని కోరారు. ఏపీలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం వెనుక కేంద్రంలోని మోదీ ప్రభుత్వ సహకారం, నిధుల కేటాయింపు ఉందని స్పష్టం చేశారు. కూటమిలో కీలక భాగస్వామి అయిన జనసేన కూడా బీజేపీకి సహకరించాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచించారు.

# అన్నదాత దుఃఖీ:భవ




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ దుఃఖిభవగా మారింది. అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయిన రైతులకు ఎలాంటి సాయం చేయకుండా అరచేతిలో వైకుంఠం చూపిస్తూ కాలం వెలదీస్తుంది. ఈ సర్కారు గత ఎన్నికల్లో రైతుల ఓట్లు కొల్లగొట్టి అధికారం చేపట్టిన వాస్తవాన్ని విస్మరించారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తున్నారు ఏడాది కాలంగా సరైన వర్షాలు లేవు, పంటలు పంట లేదు, అరకొరగా వచ్చిన పంట ఉత్పత్తిలకు గిట్టుబాటు ధరలు దగ్గడం లేదు. ఇలాంటి పరిస్థితులలో రైతులు బాగోగులు పట్టించుకోవాల్సిన సర్కారు ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుండటం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి .

**మొదటి ఏడాది ఎగ్గొట్టి..**

అన్నదాత సుఖీభవ ఇదిగో అదిగో అంటూ అన్నదాతలను ఏడాది కాలంగా ఊరిస్తూ వస్తున్న ఇప్పటికీ అతిగతి లేదు. ఏటా రూ. 20000 ఇస్తామంటూ ప్రకటించిన ఎగ్గొట్టేశారు.రెండో ఏడాది అయినా ఇస్తారా ఆశలు పెట్టుకున్న ఇవ్వడం లేదు. మే అన్నారు.. తర్వాత జూన్ 12, 24న , ఆ తర్వాత జూన్ ఆఖరి రూపు ఇస్తామన్నారు. మళ్లీ జులై మొదటి వారం అన్నారు ,ఊసూరు అనిపించారు. పిఎం కిసాన్ కింద ఇచ్చే రూ.6000 తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రూ.14000 ఇస్తామని ప్రకటించిన ఆచరణలోకి రాలేదు. కనీసం రూ.14000 ఇచ్చిన రైతులకు కొంత ఊరట ఉంటుందని రైతాంగం అంటున్నారు. ఈ సారి పీఎం కిసాన్ కింద మొదటి విడత ఇవ్వాల్సిన సొమ్ము కూడా జాప్యం చేస్తుండడంతో రైతుల కష్టాల్లో కోరుకుపోతున్నట్లు కూరుకుపోతున్న పరిస్థితి నెలకొంది

**కరుణ ఏది...?**

అన్నదాత సుఖీభవతో పాటు పంటల బీమా పథకం కింద ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదు. మరోవైపు పంటలు పండక అప్పులు పాలై పిల్లల చదువులు పెళ్లిళ్ల భారమై, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు కూడా ఎక్స్ గ్రేసియా చెల్లించలేదు. ఇక గత ఖరీఫ్ రబీలో పంటల దారుణంగా దెబ్బతినడంతో కంటి తుడుపు చర్యగా కరువు మండలాలను ప్రకటించేసి ఇనుపుట్ సబ్సిడీ రూపంలో పైసా ఇవ్వకుండా రిక్త హస్తం చూపారు. అకాల వర్షాలు ఈదురు గాలులకు దెబ్బతిన్న పంటలు కూడా ఇన్‌పుట్ ఇవ్వకుండా దాటేశారు. పంట రుణాలు చెల్లించిన రైతులకు పావలా వడ్డీ లేదు, వడ్డీ రాయితో కూడా ప్రకటించలేదు. ప్రభుత్వ సాయం కరువై అన్నదాత దిక్కులు చూస్తున్న కరుణించే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సుధాకర్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితిష్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఆదివారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఇంటింటికి తిరిగి వివరించడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ ప్రజల్లో తల్లికి వందనం పథకం సూపర్ సక్సెస్ అయిందని, ఉచిత గ్యాస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తామన్నారు. మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల గుంతల మయమైన రోడ్లను కూటమి ప్రభుత్వం బాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

**మత్స్యకారుల సంక్షేమ సంఘాల సమైక్య ప్రతినిధులు**




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాలకులు తమ వంతుగా చేయూతనందిస్తూ జీవనోపాధికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య ప్రతినిధులు కోరారు. కడప నగరంలో ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్సకారుల జీవితాలు తీవ్ర దుర్బర స్థితిలో ఉన్నాయన్నారు. చేపలు పట్టడం తప్ప మరే వృత్తి చేతగాని వీరికి బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయన్నారు. చేపలు గుడ్లు పెట్టే పరిస్థితుల్లో వీరు పస్తులతో కాలాన్ని గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రోజువారిగా కుల వృత్తి చేసుకుని జీవనం సాగిస్తున్న వీరికి అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయన్నారు. వేటకు వెళితే తిరిగి వస్తారో లేదో అనే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేయడంతో పాటు వృత్తి పరంగా కూడా తమవంతుగా తోడ్పాటు అందించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామలసీమ ప్రాంతానికి చెందిన సమాఖ్య నాయకులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున మత్స్యకారులు పాల్గొన్నారు.

# విజ్ఞానాన్ని, యుక్తిని మేళవించి రచించిన బాల సాహిత్యకర్త ఆర్.సి.కృష్ణస్వామి రాజు


## డా.. నెమిలేటి కిట్టన్న ప్రశంస

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** విజ్ఞానాన్ని, యుక్తిని మేళవించి బాల సాహిత్యాన్ని సృష్టించిన మేటి రచయిత ఆర్.సి.కృష్ణస్వామి రాజు అని విశ్రాంత తెలుగు పండితులు డా? నెమిలేటి కిట్టన్న (తిరుపతి) అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో 145వ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ,, ఆర్.సి.కృష్ణస్వామి రాజు రచనలు చిత్తూరు జిల్లా మాండలికంలో, జనం మాట్లాడుకొనే భాషలో ఉంటాయని, అదేవిధంగా అక్కడి ప్రాంతాలే ఆయన కథాకేంద్రాలుగా ఉంటాయన్నారు. ఆ తర్వాత 'ఆర్.సి.కృష్ణస్వామి రాజు బాలసాహిత్యం' అనే అంశంపై విశ్రాంత తెలుగు పండితులు డా॥ నెమిలేటి కిట్టన్న ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో రాయలసీమ కథా సాహిత్యానికి వన్నె తెచ్చిన కథకుల్లో ఆర్.సి. కృష్ణస్వామి రాజు ఒకరని, బాల సాహిత్యకర్తగా కూడా ఆయన గురుతరమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఆయనవి చిన్నాపెద్దా కథలు 650 దాకా వివిధ పత్రికల్లో ప్రచురింపబడ్డాయని, వీటిలో 150 పిల్లల కథలు ఉండడం విశేషమన్నారు. ఆర్.సి. కృష్ణస్వామి రాజు గారు తిరుపతి జిల్లా పుత్తూరు శల్య వైద్య కుటుంబానికి చెందినవారన్నారు. ఆయన మొదట కార్వేటి నగరం డ్కెట్‌లో అధ్యాపక ట్రెనింగ్ పూర్తిచేశారని, ఆ తర్వాత తిరుపతి ఎల్.ఐ.సి కార్యాలయంలో 35 ఏళ్ళ పాటు డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారన్నారు. ఆయన ఇప్పటి దాకా భిన్న వర్గాలకు చెందిన 18 కథా సంపుటాలను, 2 నవల లను వెలువరించారన్నారు. బాల సాహిత్య సృష్టిలో భాగంగా ఆయన' రాజు గారి కథలు, రాణి గారి కథలు, కార్వేటినగరం కథలు, నాన్నారం కథలు' అనే కథా




సంపుటాలను, 'మేకల బండ, మునికిష్టడి మాణిక్యం' అనే నవలలను రాశారన్నారు. ఈ రచనల్లో ఆయన వాడిన తెలుగు జాతీయాలను, సామెతలను, నుడికారాలను ఉదాహరణలతో వివరించారు. మానవీయ సంబంధాలు, విలువలు కృష్ణస్వామి రాజు బాలసాహిత్యంలో ఎలా చిత్రింపబడిరది విశ్లేషణాత్మకంగా తెలియజేశారు. కార్యక్రమాన్ని డా భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా॥ చింతకుంట శివారెడ్డి సమన్వయం చేశారు. కార్యక్రమం అనంతరం వక్త డా॥ నెమిలేటి కిట్టన్నను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాల కృష్ణశాస్త్రి, డా॥ చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది, పాఠకులు కలసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అహ్మద్ బాషా, పళ్ళె విజయ్, కుమార్, కొత్తపల్లె రామాంజనేయులు, శ్యామసుందర్ రెడ్డి, రమణమూర్తి, వెంకట రమణ, విజయ కుమార్, సుబ్బరాయుడు, బాలరాజేశ్వర రెడ్డి, నల్లపరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాచమల్లుకి కృతజ్ఞతలు తెలిపిన రాజుపాలెం మండల వైసిపి జనరల్ సెక్రటరీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్.సి.పి కేంద్ర కార్యాలయం ప్రకటించిన పదవులలో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండల కేంద్రానికి చెందిన నంద్యాల రవీంద్ర రెడ్డి మండలం వై.యస్.ఆర్.సి.పి జనరల్ సెక్రటరీగా ఎన్నుకున సందర్భంగా ఆదివారం వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి రాజుపాలెం ఇంచార్జ్ పాలూరు ఇంద్రసేనారెడ్డి, నంద్యాల ప్రతాప్ రెడ్డి గారు, ముదిరెడ్డి పల్లె వెంకట సుబ్బారెడ్డి గారు, నరపురెడ్డి లక్ష్మీరెడ్డి గారు మరియు రాజుపాలెంకు చెందిన పలువురు వై.యస్.ఆర్.సి.పి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ జిల్లాకు రావడానికి కృషి చేసిన కూటమి నాయకులకు కృతజ్ఞతలు

**టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షుడు మిద్దె మురళి**



**తొండూరు, మేజర్‌న్యూస్ :** రాయలసీమ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీ మంజూరు చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వానికి మిద్దె మురళి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షుడు మిద్దె మురళి మాట్లాడుతూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ జిల్లాకు రావడానికి కృషి చేసిన జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డికి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)కి కడప పార్లమెంట్ ఎన్ డి ఏ కూటమి ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డికి, కడప జిల్లా ఎన్‌డిఏ కూటమి శాసనసభ్యులకు నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పవు

**వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి ఎస్సై తిమోతి**



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండ లంలోని ఆదివారం గిద్దలూరు రోడ్ లో తెలుగు గంగా బ్రిడ్జి దగ్గర కలసపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. తిమోతి ఆ ధ్వర్యంలో వాహన తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా యస్.ఐ. తిమోతి, మాట్లా డుతూ వాహనదారులు జాగ్రత్తలు పాటించకపోతే కఠిన చర్యలు తీసు కుంటామని వాహనములకు సంబంధిత పత్రాలు అడిగినప్పుడు చూపించాలి. త్రిబుల్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనం నడపడం లాంటి క్రియలు పాల్పడితే సహించేది లేదని ఆయన వాహనదారులను హెచ్చ రించారు వాహనాలకు సరైన పత్రాలు లేని వాటికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా పోలీసు వారి నిబంధనలను పాటించ కుండా హెల్మెట్ లేకపోయినా మైనర్ యువకులు వాహనాలు నడిపిన ప్రభుత్వ నిబంధనలను పాటించకపోయినా అతిక్రమించి నట్లయితే వాహనాలను సీజ్ చేయడంజరుగు తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగార్జున హుస్సేను సుదర్శన్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ లో ప్రతి కార్యకర్తకు అండగా ఉండి వారికి అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మోలే సుధీర్ రెడ్డి అన్నారు. ఇటీవల వైయస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ప్రకటించిన పదవులలో భాగంగా ఎర్రగుంట్ల మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి పార్టీ పదవులు పొందిన నాయకులు ఆదివారం సాయంత్రం నిడుజివ్వి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి సారథ్యంలో వైఎస్ఆర్సిపి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బూటకపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఆనంద్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మాడిశెట్టి శివ, సహదేవ రెడ్డి, దండే రవి ప్రకాష్ లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 1994-95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన ఆనాటి విద్యార్థినీ విద్యార్థులు అందరూ 54 మంది ఆదివారం నాడు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అభిమానాలు ఆప్యాయతలు కరువవుతున్న ఈనాటి సమాజంలో దాదాపు 30 సంవత్సరాలు తర్వాత ఒకరినొకరు కలుసుకొని ఆనందంగా గడిపారు.

## చిన్నారిపై వీధి కుక్క దాడి..!

**స్థానికులు చిన్నారికి ప్రాణగండం తప్పింది..**
**వీధి కుక్కలను నిర్మూలించాలని స్థానికులు డిమాండ్**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ లోని సుమిత్రానగర్ ప్రదీప్ పాఠశాల సమీపంలో ఆదివారం సుశాంత్ అనే చిన్నారి ఇంటిబయట ఆడు కుంటుండగా ఉన్నపలంగా ఆ చిన్నారిపై వీధి కుక్క దాడి చేసి చిన్నారి కుడి చేతిని పట్టు కొని లాక్కొని వెళుతుండగా గమ నించిన చుట్టుపక్కల వారు చూసి కేకలు వేసి కుక్కను తరిమి కొట్టడంతో చిన్నారిని అక్కడ విడిచిపెట్టి కుక్క పారిపోయింది స్థానికులు తెలిపారు కుక్క దాడి చేయడంతో కుడి చేతికి తీవ్రగాయమైంది తల్లి దండ్రులు తెలిపారు. కుక్క దారిలో గాయపడిన చిన్నారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. తక్షణమేమున్సిపాలిటీ అధికారులు కుక్కలను నియంత్రించక పోతే మనుషుల పై దాడి చేసే అవకాశం ఎక్కువగా ఉంది పలువురు స్థానికులు తెలిపారు..

## తెలుగు భాషా పరిరక్షణకు వినూత్న ప్రణాళికలు అవసరం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.యన్. మాధవ్**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** తెలుగు భాషా పరిరక్షణకు వినూత్న ప్రణాళికలు అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ప్రాంగణంలో ఆదివారం తెలుగు భాషా పరిరక్షణ , కార్యాచరణపై సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ ఇంటి నుండే ఆరంభించాలని, పిల్లలను ఆ దిశగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కవులు, రచయితలు, మేధావులు కలసి చర్చాగోష్ఠులు నిర్వహించి భాషా పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యోగి వేమన విశ్వవిద్యాలయ కులసచివులు (ఇన్‌చార్జ్) ఆచార్య పుత్తా పద్మ మాట్లాడుతూ సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం తెలుగు భాషా అభ్యున్నతికి కేంద్రంగా ఉంటూ అనేక సాహిత్య కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు తెలుగుకు సంబంధించిన పలు రకాల పోటీలు నిర్వహిస్తోందన్నారు. ప్రధాన వక్త, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో భాషా పరిరక్షణ సమితి ఏర్పాటు చేసి, వాటి నిర్వహణ బాధ్యతలను అధికార భాషా సంఘం చేపట్టాలన్నారు. ఆత్మీయ అతిథులుగా ఆదోని ఎమ్మెల్యే డా? పార్థసారథి, వైయస్సార్ కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మార్కెట్ పెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ రెడ్డి, బిజెవైయం జాతీయ కార్యదర్శి పనతల సురేష్ పాల్గొన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి సభా సమన్వయం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

## బెల్ట్ షాపులపై దాడులు

**100 బాటలు పట్టుకున్న సీఐ ఎన్.వి. రమణ**




**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలో పులివెందుల డిఎస్పి, మురళి నాయక్, ఉత్తర్వుల మేరకు పులివెందుల రూరల్ సీఐ, ఎన్.వి,రమణ లింగాల పోలీస్ సిబ్బందితో కలిసి వెలిదండ్ల గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా కేశమిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, బెల్ట్ షాప్ అమ్ముతున్నాడని తెలుసుకొని వారి ఇంటి వద్ద దాడులు నిర్వహించగా దాదాపు100 బాటిళ్లు దొరికినట్టు అతనిపై కేసు నమోదు చేశామని సీఐ ఎన్.వి.రమణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బెల్టు షాపులు పెట్టి ఎంతమంది జీవితాలతో ఆడుకుంటున్నావని హెచ్చరించారు. లింగాల మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ సోదరులు నిర్వహించి బెల్ట్ షాపులు పెట్టిన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన అన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో స్కూల్ ల వద్ద గాని, దేవాలయాల వద్ద గాని,మద్యం సేవించిన సిగరెట్లు తాగిన వారి పైన కూడా కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు. అలాగే మట్కా, జూదం, గంజాయి, కార్డ్స్ నక్కా ముట్టి, ఇలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని లింగాల మండల వ్యాప్తంగా ఇలాంటివి ఎక్కడ తావు లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి వ్యవసాయం కానీ, ఏదైనా పనులు కాని చేసుకొని ఉండాలా భార్యాబిడ్డలతో ఆనందంగా జీవించాలని అన్నారు. బెల్ట్ షాపులలో మద్యం సేవించి భార్యాబిడ్డలను కొట్టడం గానీ, గ్రామాలలో గొడవలు పెట్టుకోవడం గాని, ఇలా చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని సిఐ ఎన్.వి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, శేషయ్య, హెడ్ కానిస్టేబుల్ రైటర్ రాజు, కానిస్టేబుల్ రవి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణ శివారులోని హనుమాన్ జంక్షన్ వద్ద అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ పట్టుబడినట్లు వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ వివరాలు వెల్లడించారు. ఆదివారం తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. దీంతో ఎలాంటి అనుమతులు లేని ఏపి39 యుబి 7567 నెంబర్ గల ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ని స్టేషన్ కి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాక్టికల్ ఎస్సై సుబహాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాదయాత్రగా బ్రహ్మంగారిని దర్శించుకున్న తెలంగాణ విశ్వ బ్రాహ్మణులు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకోవడానికి తెలంగాణ నుండి బ్రహ్మంగారి భక్తులు విశ్వబ్రాహ్మణులు వారి సొంత గ్రామం నుండి బ్రహ్మంగారి మఠానికి పాదయాత్రగా బయలుదేరి నేడు బ్రహ్మంగారి దర్శించుకున్నారు. వీరికి స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెరువు పల్లె ప్రతాపచారి, పూర్వపు మఠాధిపతి కుమారులు సోదరులు వీరభద్ర స్వామి, బంగారు విశ్వరూపాచారి, తువ్వపాటి ప్రసాద్ ఆచారి,వేణుగోపాల్ నాగరత్న చారి తదితరులు కలిసి స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఈ సందర్భంగా బ్రహ్మంగారి మఠానికి విచ్చేసి పాద యాత్రగా వచ్చిన విశ్వ బ్రాహ్మణులకు సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్ర ఈనెల ఆరవ తేదీన ఎల్బీనగర్ లో ప్రారంభమై 22 రోజులు 450 కిలోమీటర్లు పాటు సుదీర్ఘంగా యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఆంధ్ర కర్ణాటక సత్రంలో జరిగిన ముగింపు సభ లో శ్రీ ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివ కుమార స్వాములవారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు పంచవృత్తులు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి దానిని ఆధునికరించి కాపాడుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర తొలి సభ పతి, ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి,ఏసీపి కేఎం కిరణ్ కుమార్, బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు బంగారు బాబు, ప్రసంగించారు.

## ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యకరమైన మాంసాన్ని విక్రయించలి

### మాంసపు - చేపల షాపులను తనిఖీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ ప్రజలకు ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యకరమైన మాంసాన్ని విక్రయించలి దుకాణాల యజ మానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సి పల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు ఆదివారం ఉదయం పలు మాంసపు మరియు చేపల షాపులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యకరమైన మాంసాన్ని విక్ర యించాలని మాంసపు అంగడి యజమానులకు సూచించారు.అలాగే మాం సము విక్రయ దారులు ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడరాదని తెలియజేశారు. ఇందుకు విరు ద్ధంగా వ్యవహరిస్తే అంగడి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుకాణ దారులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువల కమిటీ చైర్మన్ గా భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల ప్రాంతవాసి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి నైతిక విలువలు కమిటీ చైర్మన్ గా నియామకం కాబడిన ఆయనకు టిడిపి నాయకుడు రాంగోపాల్ రెడ్డి సుపరి చితుడు కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మైసూరా రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన నాయకులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలను, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చేస్తున్నటువంటి ఆయనను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్ లు నైతిక విలువలు కమిటీ చైర్మన్ గా ఎన్నిక చేయడం సంతోషించదగ్గ విషయమని, మా అభిమాన నాయకుడు ప్రజాదరణతో ప్రజా ప్రతినిధులతో మరెన్నో ఉన్నత పదవులు సాధించి ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని తెలియజేస్తూ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి శ్రావణ మాస ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఉదయా స్తమాన అమ్మవారికి పంచామృ తాభిషేకం సహస్రనా మార్చన కుంకు మార్చన తదితర పూజా కైకర్యాల అనం తరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ, అంకాలమ్మ తల్లికి ప్రతి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, వాటిలో భాగంగా శ్రావణమాసం పురస్కరించుకొని అంకాలమ్మ తల్లికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలియ జేశారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# సేవా దృక్పథంతో మానవతా ముందడుగు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఎర్రగుంట్ల మండల శాఖ ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ముందడుగులో ఉంది. ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ డి. రఘురామిరెడ్డి అధ్యక్షతన గౌతమ్ హై స్కూల్ నందు సమావేశం జరిగింది. ప్రపంచ మానవాళి శాంతి కోసం సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు .ఈ సమావేశంలో మానవత సభ్యత్వ నమోదు విషయంపై కమిటీ చర్చించింది. అలాగే మానవత అందిస్తున్న వివిధ సేవలపై భవిష్యత్తు ప్రణాళికను రూపొందించేందుకు నిర్ణయించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీ కె త్రివిక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మానవత చేస్తున్న సమాజ సేవ ఎంతో ఉన్నతమైందన్నారు. తాను కూడా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నానని, ఎర్రగుంట్ల మండల శాఖకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అర్హులైన అభాగ్యులకు మాత్రమే మానవత సేవలు సంపూర్ణంగా అందాలన్నారు. అనంతరం త్రివిక్రమ్ రెడ్డిని మానవత యూనిట్ సభ్యులు శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించారు.



## మానవతా తరపున ఆర్థిక సాయం

మండల పరిధిలోని వలస పల్లె గ్రామానికి చెందిన నంద్యాల వెంకటరమణకు రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో డయాలసిస్ చేయించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి పోలియో వచ్చిన కుమారుడు కూడా ఉండడంతో కుటుంబం గడవడం కష్టంగా ఉంది. అతనికి మానవత ఎర్రగుంట్ల మండల శాఖ ఆధ్వర్యంలో రూ.5000 రూపాయల ఆర్థిక సహకారం అందించింది. అలాగే మానవత కుటుంబ సభ్యులైనటువంటి మధుసూదన్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, సతీష్ తదితరులు మరో రూ.1800 వ్యక్తిగతంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత ఎర్రగుంట్ల మండల శాఖ అధ్యక్షుడు సానేపల్లి మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి గోనెపాటి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడు జిల్లెల్ల ఉపేందర్ రెడ్డి, ట్రెజరర్ సురేష్, ఈసీ మెంబర్ భాస్కర్, మానవతకు చెందిన మేడా రమేష్ బాబు, జిల్లెల్ల చెన్నకేశవరెడ్డి, జక్కు చెన్న కృష్ణారెడ్డి, కానాల రామసుబ్బారెడ్డి, రాచమల్లు రాజ వర్ధన్ రెడ్డి హనుమన గుత్తి శ్రీరాములు, మోహన్ రెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన ఆర్టీపిపి బిఎంఎస్



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లాకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు పీవీఎన్ మాధవ్ ను ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లా యిస్ యూనియన్ బి ఎం ఎస్ రాష్ట్ర అధ్య క్షులు రామ గోపాల్ రెడ్డి కలిశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి మొదటసారిగా కడప జిల్లా కు వచ్చిన సందర్భం గా మర్యద పూర్వకంగా కలిసిన ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్- జి 445( బీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు చౌటిపల్లి రామగోపాలరెడ్డి , కడప జిల్లా ప్రసిడెంట్ దేవేంద్రరావు లు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం యూనియన్ డైరీ ఆయనకు అందజేశారు. తర్వాత విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మిక సమస్యల సమస్యలను చర్చించారు.

## ముగిసిన భాగవత పఠనం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజ కవర్గం ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటిలో వారం రోజులపాటు నిర్వహించిన భాగవత పఠనం ఆదివారం విజయవంతంగా ముగిసింది. స్థానిక ఉమామ హేశ్వర స్వామి రైతు సంఘం అన్నదాన సత్రం వారి ఆధ్వర్యంలో సింహా ద్రిపురం అనంతపురం జిల్లా ఎల్లనూరు మండలం దంతాలపల్లి భాగవత భక్త సమాజం నేతృత్వంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఉదయం ఆలయం చుట్టూ మహిళలు కలశ ప్రదర్శన చేశారు. అలాగే ప్రముఖ వాస్తు పండితులు నంది అవార్డు గ్రహీత శివ రామిరెడ్డి ఆధ్వ ర్యంలో వ్యాఖ్యానం చేపట్టారు. భాగవత పండితులకు ఉమామహేశ్వర స్వామి చిత్రపటాలను బహుకరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ద తిమ్మా రెడ్డి, చిన్న తిమ్మారెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చెన్న కేశవులు, బొబ్బల రామలక్ష్మ, సుధాకర్ నాయుడు, దంతలపల్లి సర్పంచ్ శివ నాగిరెడ్డి, రాయలసీమ మీడియా ఇంచార్జ్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

## సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వర్షాకాలం వచ్చి చేరిన నేపథ్యంలో, డెంగ్యూ వ్యాధి వ్యాప్తి ప్రమాదం అధికంగా ఉంటుంది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ప్రతి ఒక్కరూ డెంగ్యూ నివారణలో భాగస్వాములు కావాలని మనవి చేయడమైనది. డెంగ్యూ అనేది వైరల్ వ్యాధి, ఇది ఏడిస్ ఈజిప్టై అనే దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది.- ఈ దోమలు ఎక్కువగా పగటి సమయంలో కుడుతాయి.

### డెంగ్యూ లక్షణాలు:

104°F వరకు అధిక జ్వరం, తలనొప్పి, కంటి వెనక నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, చర్మంపై ఎర్రటి మచ్చలు, వాంతులు, వాంతులలా అనిపించడం, బలహీనత, నీరసం. ఈ లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలి. డెంగ్యూకు నిర్దిష్టమైన మందు లేకపోయినా, త్వరగా గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చు.డెంగ్యూ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు: వర్షపు నీరు ఏ ప్రదేశంలోనూ నిల్వ ఉండ కుండా చూడండి నీటి డబ్బా లు, ట్యాంకులు, కూలర్లు, డ్రమ్ములు వీటిని తరచూ శుభ్రపరచండి వారం వారం "ఫ్రైడే-డ్రైడే" పాటించి, నీటి నిల్వలను ఖాళీ చేయండి ఇంటి బయట చెత్త, పాత రబ్బరు టైర్లు, బాటిల్స్ వంటివి తొలగించండి చిన్న పిల్లలు, పెద్దలు పొడవైన చేతులు, కాళ్లు కప్పే దుస్తులు ధరిం చాలి. ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలి.ప్రభుత్వ వైద్య సేవలు డెంగ్యూ అను మానిత లక్షణాలతో వచ్చే రోగులకు ఉచితంగా పరీక్షలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స ఉచితం అవసర మైన రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయి సమాచారం కోసం మీ సమీప ఆశా కార్యకర్త, ఆరోగ్య కార్యకర్తలు ను సంప్రదించండి

# ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా గొల్లయ్యగారి సురేంద్రా రెడ్డి ప్రమాణ స్వీకారం

## రైతుల కళ్ళలో ఆనందమే కూటమి ప్రభుత్వ ధ్యేయం పుత్త.కృష్ణ చైతన్య రెడ్డి

## గాలేరు బి నగరి ప్రాజెక్టు వల్ల 80 వేల ఎకరాలకు నీటిపారుదల: పుత్తా నరసింహారెడ్డి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెల్లటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పాత సంగటి పల్లెకు చెందిన గొల్లయ్యగారి సురేంద్రా రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు యువ నేత పుత్త కృష్ణ చైతన్య రెడ్డి,, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహా రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కమలాపురం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి మాట్లాడుతూ,, రైతుల కుటుంబాలు సంతోషంగా ఉండాలంటే ముఖ్యంగా నీరు ప్రముఖమైందని తాము ఏ పంటలు వేసుకున్న అవసరమైనటువంటి నీరు ఉంటేనే అది సాధ్యపడుతుందని గాలేరు నగరి కాలువకు సంబంధించి 1000 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని ముఖ్యంగా దీనివల్ల 80,000 ఎకరాల కు నీటిపారుదల జరుగుతుందని పెండ్లిమర్రి ,,చింతకొమ్మదిన్నె,, వల్లూరు మండలాలకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యంగా పెండ్లిమర్రి మండల రైతులు ఆర్థికంగా బలపడే అవకాశాలు ఉన్నాయని నిమ్మ, మిరప, అరటి లాంటి ఉద్యానవన పంటలు రైతులు సాగు చేస్తే బాగుంటుందని ఇవన్నీ జరగాలంటే రైతు ఆర్థిక పరిస్థితి బాగుండాలని అలా వీరి బాగు కోసం వ్యవసాయ పరపతి సంఘాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వీటి ద్వారా రైతులు రుణాలు పొంది, సకాలంలో బ్యాంకులకు రుణాలు తీర్చాలని పేర్కొన్నారు..ఇక ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ,, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తాయని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి,, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ఈ సంఘాలు ఎంతో సహాయ పడతాయని,, ఈ సంఘాలు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు సరఫరా చేయటం, అలాగే పంట చేతికి వచ్చిన తర్వాత రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడం చేస్తాయని, ఈ సంఘాలు రైతుల సామాజిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటాయని రైతులు ఈ సంఘాల యొక్క సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఇక వెల్లటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సురేంద్రారెడ్డి రైతుల బాగోగులను గుర్తించి వారికి దోహదపడే విధంగా స్పందించాలని,, కూటమి ప్రభుత్వం రైతుల విషయంలో ముందుంటుందని మన కమలాపురం నియోజకవర్గంలో 90 శాతం రైతులే ఉంటారని వారి ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి మేము సిద్ధంగా ఉంటామని తెలియజేశారు.

### అనంతరం నూతన చైర్మన్ ను అభినందిస్తూ, శాలువాతో సన్మానించారు..

అనంతరం నూతన చైర్మన్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ, పార్టీకి కొన్ని సంవత్సరాలుగా కార్యకర్తగా ఉంటూ పెద్దాయన కనుసన్నలలో నడిచిన ఓ సామాన్య రైతునైన నాకు ఈ బాధ్యతను అప్పగించిన మా పెద్దాయన నరసింహారెడ్డి గారికి, ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు చెప్పిన ప్రకారం మండలంలోని రైతులందరికీ ఈ సొసైటీ ద్వారా ఎంత మేలు చేయాలో అంత చేస్తానని వారికి మనస్ఫూర్తిగా తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్. పి. జి.ఆర్, కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు,సింగిల్ విరైతుల కళ్ళలో ఆనందమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..పుత్త.కృష్ణ చైతన్య రెడ్డి. గాలేరు బి నగరి ప్రాజెక్టు వల్ల 80 వేల ఎకరాలకు నీటిపారుదల.పుత్త. నరసింహారెడ్డిడో చైర్మన్లు, మండలం లోని వివిధ ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నైతిక విలువల మొక్కలు నాటండి

## మానవతకు రిటైర్డ్ ఎస్ ఈ సూచన



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సమాజంలో నైతిక విలువలు పెంపొందించే దిశగా మానవతా సంస్థ విస్తృతంగా కృషి చేయాలని ఏపీ ఎస్పీడీసీ పిఎల్ తిరుపతి విభాగ రిటైర్డ్ ఎస్ ఈ మాజీ డైరెక్టర్ శివప్రసాద్ రెడ్డి అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన పులివెందులలో ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన విశిష్ట అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మానవీయ విలువల మొక్కలను ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల్లో నాటాలన్నారు మానవతా సంస్థ సాంకేతికను అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు సేవాభావంతో సమాజ సేవ చేయాలన్నారు, ముఖ్య అతిథిగా విచ్చేసిన లీలావతి వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలుపతన వుతున్నాయి అని ముఖ్యంగా పిల్లల్లో అవి కనిపించ లేదన్నారు, మానవత కృషి ఎంతో అవసరమన్నారు. సంస్థ చైర్మన్ డి. వి. కొండారెడ్డి తమ ప్రసంగంలో మానవతా సంస్థ పనితీరును సాధక బాధలను విపులంగా వివరించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ సాంబశివరెడ్డి కన్వీనర్ బివి కృష్ణారెడ్డి ,అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంవీ శేషయ్య ,అల్పా హార దాత రిటైర్డ్ హెడ్మాస్టర్ జోగేంద్ర రెడ్డి, ప్రసంగించారు. మానవతా సంస్థ అతి థులను సత్క రించి మేమెంటోలను అందజేయడం జరిగింది. కార్య క్రమంలో మానవతా సభ్యులు నాగేంద్ర, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి మరి యుమానవతా సభ్యులుతమ అమూల్యమైన అభిప్రాయాలను తెలియ జేయడం జరిగింది.

# రైతు సంక్షేమం కోసం జీవితాంతం కృషి

## రైతుల కోసం సూర్యపుత్ర ఆర్గానిక్ పంట మందు తయారీ

## డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్



**తొండూరు మేజర్‌న్యూస్ :** భారతదేశంలో రైతు లేనిదే దేశం లేదని అందువల్ల రైతుల సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని తొండూరు మండలం గంగనపల్లె వ్యవసాయ క్షేత్రంలో రీసెర్చ్ ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీసెర్చ్ ఫౌండేషన్ తరపున తయారుచేసిన సూర్యపుత్ర ఆర్గానిక్ పంట పురుగుమందు ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ చదివిన చదువు ఉన్న ఊరికి కన్న దేశానికి ముఖ్యంగా రైతులకు ఉపయోగపడాలన్న ఉద్దేశంతో ఐదు సంవత్సరాల క్రితం డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో చీని అరటి, ఇతర పండ్ల తోటల రైతులకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల్లో ఎన్నో చోట్లకు వెళ్లి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా పండ్ల తోటల రైతులు సకాలంలో సరైన సూచనలు సలహాలు లేక చేతికి వచ్చిన పంటను ఎన్నోసార్లు కోల్పోవడం జరిగిందినీ తాను ఈ విషయాన్ని గమనించాను అన్నారు. అందువల్ల రైతుల కోసం తాను ఏమైనా చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో భాగంగానే తాను మొట్టమొదటగా నాలుగు ఎకరాల వ్యవసాయ పొలం కొని అందులో చీని పంట ఇతర పంటలు సాగు చేసి వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిశోధనలు చేస్తూ రైతుల కోసం తగిన సలహాలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే తాను రైతుల కోసం సూర్యపుత్ర బయో ఆర్గానిక్ మందును దేశీయ గోమూత్రంతో తయారు చేయాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. ఈ విధంగా తాను ఈ సూర్యపుత్రను తయారు చేసినట్లు వెల్లడించారు.ఈ నేపథ్యంలోనే తమ వ్యవసాయ క్షేత్రంలో గోశాలను ప్రారంభించామని వెల్లడించారు. గోమూత్రంతో ఆర్గానిక్ విధానంలో సూర్యపుత్ర అనే పంట మందును తయారు చేయడం జరిగిందని, ఇది రైతుల సంక్షేమం కోసమే తయారు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. తమ ఫౌండేషన్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు దీనిని లాంఛనంగా ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తాను లక్షలాది మంది రైతులకు చీని, అరటి, పండ్ల పంటల సాగు విషయంలో ఎన్నో విలువైన సూచనలు, సలహాలు అందజేస్తూ రైతుల కష్టసుఖాల్లో భాగం పంచుకున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా తాను రైతుల కోసం ముఖ్యంగా పండ్ల తోటల పెంపకంలో మెలకువలు ఇతర సూచనలను సలహాలను ఇస్తూనే ఉంటానన్నారు. ఇప్పటికే తన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా కూడా అలాగే ఫోన్ లో కూడా దక్షిణ భారత దేశంలోని నాలుగు రాష్ట్రాలకు చెందిన రైతులకు సూచనలను సలహాలను ఇస్తూనే ఉన్నానన్నారు. రైతుల కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగడమే తన ధ్యేయమని వివరించారు. .సూర్యపుత్ర పంట మందును ప్రారంభించిన డాక్టర్ ఆర్ ఎస్ ఎస్.దేశీయ గోమూత్రం ఆధారంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తయారు చేసిన సూర్యపుత్ర ఆర్గానిక్ మందును ఆదివారం లాంఛనంగా ప్రారంభించి రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ వ్యవసాయ క్షేత్రంలో గోశాలను కూడా లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లూ క్రాఫ్ట్ ఎండి రాంబాబు, ధరణి బయో ఆర్గానిక్ సీఈవో సతీష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సానా కొండారెడ్డి, చక్రపాణి హాస్పిటల్ ఎండి డాక్టర్ చక్రపాణి, పలువురు శాస్త్రవేత్తలు వివిధ ప్రాంతాల నుంచి రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేంపల్లికి చెందిన కవి అకాడమీకి చెందిన చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

# కడప ఉక్కు పై రాష్ట్ర ఎంపీలు. పార్ల మెంట్ సమావేశాలలో గళం విప్పాలి

## కూటమి ప్రభుత్వం ఉక్కు పరిశ్రమపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో రాష్ట్రంలోని ఎంపీలు కడప ఉక్కు పై గళం విప్పాలని తదనం తరం జిల్లాలో ఉక్కునిర్మాణం కొరకు పట్టుబట్టి నిధులు మంజూరు చేయించు కోవాలని అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడి యం చిన్ని తెలిపారు ఆదివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ నాయకులతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లా డుతూ. కేంద్రం కడప ఉక్కు పైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు కాలేదు అన్నారు విభజన హామీ అయినా కడప ఉక్కు పైన కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందన్నారు రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు మారుతున్న ఉక్కు నిధులు రాబట్టడంలో విఫలం చెందాయి అన్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి ముఖ్యమంత్రి మారుతున్నారు ఉక్కు శిలాఫలకాలకే పరిమితం అవుతున్నాయి ఉక్కు పరిశ్రమను ఎన్నికల హామీగానే చూస్తున్నారు కానీ వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమ ఏర్పాటుకు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని వారు ప్రశ్నించారు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో అయినా మన రాష్ట్ర ఎంపీలు కడప ఉక్కు పరిశ్రమ పైన గళం విప్పి నిధులు రాబట్టాలని వారు కోరారు కడప ఉక్కు కోసం రాబోవు రోజులలో పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని అవసరమైతే కడప ఉక్కు పరిశ్రమ కోసం రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు తెలిపారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్,ఎస్ కే ఆదిల్ ఉపాధ్యక్షులు యువరాజ్, సుధాకర్, సహాయ కార్యదర్శి నరసింహ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కడప శిల్పారామంలో ఆదివారం ఆటవిడుపు




**కడప టౌన్ మేజర్‌న్యూస్ :** కడప శివారులోని శిల్పారామం లో ఆదివారం సాయంత్రం వారాంతపు ఆటవిడుపు లో భాగంగా సాంస్కృతిక కళావేదిక మీద సుజాత వారి సహకారంతో కడప నగరానికి చెందిన బాబులు డాన్స్ అకాడమీ వారు శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు నృత్యాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పాటలు గోదారి గట్టు మీద రామచిలకవే, గొబ్బియాలో గొబ్బియాలు, ఇస్మార్ట్ శంకర్, గళ్ళు గళ్ళు తదితర పాటలకు నర్తించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం సీని యర్ అసిస్టెంట్ లు ఓబులేసు, శివ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిం చారు. శిల్పా రామం చుట్టూ తిరుగుతూ, కొనుగోళ్లు చేస్తూ ప్రజలు సందడిగా గడిపారు.

## జాతీయస్థాయి తైక్యాందోలో 9 మెడల్స్ సాధించిన

- మాస్టర్ మారుగాని సుధీర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న క్రిడాకారులు




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** జాతీయస్థాయి థైక్వాండ పోటీలలో 9 మెడల్స్ సాధించినట్లు మాస్టర్ మారుగాని సుధీర్ తెలిపారు. ఈనెల 25,26 తేదీలలో విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో టైక్వాండ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కఠినమై శిక్షణలో సాధన చేస్తూ విజయం సాధించడం జరిగిందని మాస్టర్ మారుగాని సుధీర్ కుమార్ తెలిపారు. విద్యార్థులు విజయం సాధించడం పట్ల శ్రీ షిర్డి సాయి వివేకనంబీ హైస్కూల్ యాజమాన్యం అయిన కరెస్పాండెంట్ లోకేష్ రాయల్, హెడ్మాస్టర్ యం. మస్తాన్ మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. పీ-వెయిట్ క్యాటగిలే విభా గంలో అవినాష్ రాయల్,జేస్టాది క్రాంతి ప్రతాప్, సబ్ జూనియర్ విభాగంలో కౌషిక్ క్రిష్ణ, నవీనకుమార్, జూనియర్ విభాగంలో గురు చైతన్యలు బంగారు పతకాలు సాధించారు. సబ్ జూనియర్ విభాగంలో నాగశ్రీ చరణ్, శేషు నరసింహ, స్కంద ధృవన్ రాయల్ లు సిల్వర్ మెడల్ సాధించారు.జూనియర్ విభాగంలో హరి శేఖర్ బ్రాంజ్ మెడల్, శివ గోవర్ధన్ నాల్గవ స్థానంలో నిలవడం జరిగిందని మాస్టర్ తెలిపారు. దువ్వూరుకు 9 పథకాలు రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభ్యాతలు హర్షం వ్యక్తం చేశారు.

## కడపకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన మాధవ్ తొలిసారిగా కడప జిల్లా పర్యటనకు ఆదివారం రానున్నారు. ఈ నేపథ్యంలో కడపలో జరుగు సమావేశానికి పోరుమామిళ్ల మండల బిజెపి నాయకులు తరలి వెళ్లారు.

# సతీష్ రెడ్డి మనస్తత్వం పులివెందుల ప్రజలకు బాగా తెలుసు

### లోకేష్ మెప్పు కోసమే టిడిపి నాయకులు దిగజారుడు రాజకీయ ఆరోపణలు

### పులివెందుల వైకాపా నాయకులు టిడిపి నాయకుల పై మండిపాటు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సతీష్ రెడ్డి మనస్తత్వం పులివెందుల ప్రజలకు తెలియంది కాదు, లోకేష్ మెప్పు కోసమే సతీష్ రెడ్డి పై పులివెందుల టీడీపీ నాయకులు ఒకరికిమించి ఒకరు బురద జల్లే, దిగజారుడు ఆఆరోపణలు చేస్తున్నారని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల నియోజకవర్గం వైకాపా నాయకులు టిడిపి నాయకులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆదివారం పులివెందుల జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడం గురించి జబ్బలు చరుస్తూ మాట్లాడే మీరు ఒకసారి మా పార్టీ విడుదల జేసిన క్యూఆర్ కోడ్ ఓపెన్ చేసి మీ నాయకులు ఇచ్చిన హామీలు చూస్తే మీరే సిగ్గుపడాల్సిన పరిస్థితి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటు రాష్ట్రం లో ఎక్కడి గురించో మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు మన పులివెందుల లో అభం శుభం తెలియని మైనర్ విద్యార్థులపై అక్రమంగా హత్యాయత్నం కేసు పెట్టించిన దుస్థితి టీడీపీ నాయకులది,రెడ్ బుక్ రాజ్యాంగం తో పాటు అక్రమ రేషన్ రవాణా, పేకాట, గంజాయి, మహిళలపై అత్యాచారాలు, భూకబ్జాలు , అనధికార మద్యం బెల్ట్ షాపులు వంటి వాటితో శాంతిభద్రతలను నాశనం చేసి భ్రష్టు పట్టించారు, వీటన్నిటిపై పట్టభద్ర ఎమ్మెల్సీగా మీరు ప్రజలకు సమాధానాలు చెప్పాలి ,సతీష్ రెడ్డి కంటే మీకు చంద్రబాబు మనస్తత్వం గురించి పెద్దగా తెలియకపోవచ్చు, రాయలసీమ ప్రాంతం పై, పులివెందుల పై చంద్రబాబు ధోరణి తెలుసుకుని మీరు ,కూడా యూటర్న్ తీసుకునే ఒక రోజు రానే వస్తుంది, బీటెక్ రవి 2014 లో మరియు మా పార్టీ అధికారం లో ఉన్నప్పుడు మీరు మా పార్టీ నాయకుల ద్వారా పార్టీ మారాలి జగన్ పంచన చేరాలని ప్రయత్నాలు చేయడం వాస్తవం కాదా,కానీ సతీష్ రెడ్డి నికచ్చి మనిషి కాబట్టే పార్టీ మారాలనుకున్నాడు మారాడు అంతే కానీ మీలాగ అందితే జుట్టు లేకపోతే కాళ్ళు పట్టుకొనే శైలి కాదు సతీష్ రెడ్డి,గతంలో 2011 లో బీటెక్ రవి కి వచ్చిన ఓట్లు ఎన్ని, సొంత గ్రామం కసనూరు లో నీకు వచ్చిన మెజారిటీ ఎంతో దానిని గుర్తు పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది , , ఇకపోతే 2024 లో కేంద్ర ఎన్నికల సంఘానికే ఈ దఫా ఓట్ల లెక్కల సంగతి మింగుడు పడటం లేదు, అడ్డగోలుగా ప్రజల ఓట్లు కాకుండా ఈవీఎం ఓట్లు సాధించి వాపును చూసి బలుపు అనుకుంటున్నారు , పట్టభద్ర శాసనమండలి ఎన్నికల్లో మీ పార్టీ నిలబెట్టిన అభ్యర్థి రాంగోపాల్ ను ఓడించాలని మా పార్టీ నాయకులు తో బీటెక్ రవి సంప్రదింపులు జరిపిన మాట వాస్తవం కాదా, రిగ్గింగ్ చేసుకోండి అని చెప్పిన మాట వాస్తవం కాదా, మీరు ఇచ్చే ప్రెస్ మీట్లు కేవలం లోకేష్ , చంద్రబాబు మెప్పుకోసమే తప్ప వేరొకటి లేదని మీరు మా నాయకులతో వాపోయిన మాట వాస్తవం కాదా,అటు రాష్ట్రం లో ఇటు పులివెందుల లో జగన్ మోహన్ రెడ్డి పరిపాలన దక్షత చూసే సతీష్ రెడ్డి ఈ రోజు వైఎస్ కుటుంబం వైపు నిలబడటం జరిగింది,చంద్రబాబు ను లోకేష్ ను పదే పదే కలిసే మీరు ,పులివెందుల లో జగన్ మోహన్ రెడ్డి కోట్లు ఖర్చు పెట్టి కట్టించిన మెడికల్ కాలేజీ కి కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతి వచ్చిన 50 సీట్లనుమీ ప్రభుత్వం వెనక్కిపంపితే ఎందుకు ఈ విషయం పై ప్రశ్నించరు, ఎందుకు చంద్రబాబు ను ఒప్పించి మన ప్రాంతానికి మేలు చేకూరే పనులు చేయలేకపోతున్నారు , పులివెందుల ప్రాంతం లో నిలిచిపోయిన పెండింగ్ పనుల గురించి ఎందుకు మీ నాయకుణ్ణి ప్రశ్నించరు. ఈ రోజు సుప్రీమ్ కోర్టు పరిధిలో ఉన్న బైరటీస్ ను రాత్రికిరాత్రే దొంగగా తరలించి వాటాలు పంచుకోవడం వాస్తవం కాదా , ఇక అక్రమ మైనింగ్ గురించి మీ పార్టీ వారే ఒకరి పై ఒకరు ఫిరాయింపులు ఆరోపణలు చేసుకొంటూ ఇప్పుడు వైసీపీ నాయకులపై మాట్లాడటం విడ్డూరంగా ఉంది,ఇప్పుడు మన ప్రాంతం లో ఉన్న అన్ని నీటి ప్రాజెక్ట్ లలో నీరు పుష్కలంగా ఉన్నా పులివెందులలో రైతులకు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతుంటే వారి గోడు ఏమాత్రం అయినా పట్టించుకున్నారా. ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయాయని అధికారులు చెబితే పట్టిచుకొనే నాథుడే లేడు, వీటి పై మా నాయకుడు ఎంపీ అవినాష్ రెడ్డి తాను ఏర్పాటు చేస్తానని ముందుకు వస్తే ఆ ట్రాన్స్ ఫార్మర్లు బిగించవద్దని అధికారులను మీరు బెదిరించలేదా, ఈ సంఘటన ఈ ప్రాంత రైతుల పట్ల మీకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది,కూటమి నాయకులు ఊకదంపుడు మాటలు మానుకొని ఈ రోజు పులివెందుల మొదలుకొని కడప జిల్లా, రాష్ట్రం మొత్తం ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటి మీద దృష్టి పెట్టాలి అని వైసీపీ నాయకులు టీడీపీ నాయకులను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, వేముల మండల కన్వీనర్ సాంబశివా రెడ్డి, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్, జెడ్పిటిసి బయపు రెడ్డి,తొండూరు మండల కన్వీనర్ రవీంద్ర రెడ్డి, పులివెందుల మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ సర్వోత్తమ రెడ్డి, లింగాల మండల కన్వీనర్ బాబు రెడ్డి,వైస్ చైర్మెన్ హాఫీజ్,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, జిల్లా నాయకులు నూరుల్లా, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు

## వెన్నపూస వెంకట రెడ్డి నేత్రదానం ఇద్దరు అంధుల కు చూపు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని చిన్న కుడాల గ్రామానికి చెందిన వెన్నపూస,వెంకటరెడ్డి (88) ఆదివారం మరణించడం తో ఆయన భార్య కామాక్షమ్మ, కుమారుడు వేణుగోపాల్ రెడ్డి, కుమార్తె లు అన్నపూర్ణ, జయప్రద, అరుణకుమారి, కోడలు పద్మావతి, అల్లుళ్ళు సుదర్శన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శివ నారాయణ రెడ్డి, మనవడు శ్రీనివాస్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ అరవింద్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఒక మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం నేత్రదానం పై అవగాహన కలిగి నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. నేత్రదానం చేయదలచుకున్న వారు 9966509364 కి సంప్రదించగలరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం ఆ కుటుంబానికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## మైనార్టీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఎర్రగుంట్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో పోలీస్ స్టేషన్ వెనుక వీధిలో దొండపాడు రస్తాలో నివాసం ఉంటున్న మైనార్టీ నాయకుడు ఇస్మాయిల్ ను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆరోగ్యం బాగలేక కడపలోనీ ఆస్పత్రులో ఆపరేషన్ చేయించుకుని మైనార్టీ నాయకుడు ఇస్మాయిల్ ఇంటికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకొని ఇస్మాయిల్ ఇంటి వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పరామర్శించే ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తగు సూచనలు జాగ్రత్తలు తెలియజేశారు అనంతరం ఎర్రగుంట్ల లోని కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నిద్రలేని రాత్రులు వైసిపి నేత సతీష్‌కే

## సతీష్ రెండు ప్రశ్నలకు సూటిగా సమాధానం ఇస్తే మాట్లాడడం మానేస్తా

## టిడిపి మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు నిద్రలేని రాత్రులు అంటున్న వైసీపీ నేత సతీష్ రెడ్డి కే నిద్రలేని రాత్రులు ఉన్నాయని, నిన్ను టార్గెట్ చేయాల్సిన అవసరం లోకేష్ కు ఏ మాత్రం లేదని టిడిపి మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) తేల్చి చెప్పారు. కడప రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నుండి వైసీపీలోకి సతీష్ రెడ్డి వెంట వెళ్ళింది ఐదు శాతం క్యాడర్ మాత్రమే అని, 95 శాతం క్యాడర్ మాతోనే ఉందని చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీకి భయపడి పారిపోయింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. నీపై భౌతిక దాడులు చేసే ప్రసక్తే లేదని, ప్రాణహాని ఉండేది వైఎస్ కుటుంబం నుంచే అని ఆయన హెచ్చరించారు. 25 సంవత్సరాలు ఇన్చార్జిగా పని చేసిన వ్యక్తి పోయినప్పటికీ జగన్ మెజార్టీని తగ్గించామా, లేదా అన్నారు. మీ సొంత మండలం, సొంత బూతులోనే నాకు మెజార్టీ వచ్చింది వాస్తవం కాదా అని, వచ్చిన మెజార్టీని ఆయన గుర్తు చేశారు. వేల్పుల సంఘటనలో మీసం, చిరునవ్వు ఏమయ్యాయని, రెండు ప్రశ్నలకు సతీష్ రెడ్డి కచ్చితంగా సమాధానం ఇస్తే, ఆయన గురించి మాట్లాడడం మానేస్తానని, ఏడుసార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, వైసిపి ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు జరిగాయి అంటున్నావ్, నిజమేనా. వేల్పుల సంఘటనలో కాల్పులు జరిపింది గన్ మ్యాన్ లేక మీరా అని సతీష్ రెడ్డికి



ప్రశ్నలను సంధించారు. సారాయి వ్యాపారం కోసం దౌర్జన్యం చేయలేదా, వై ఎస్ రాజారెడ్డి హత్య కేసులో నీ పేరును చంద్రబాబు పుణ్యాన తొలగించిన విషయం గుర్తు లేదా అని,శృతి మించి మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం హామీలన్నీ అమలు చేసి తీరుతుందని, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ త్వరలో అమలు అవుతాయని చెప్పారు.



## హరిప్రియ లాడ్జ్ పునఃప్రారంభం

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి**

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** వ్యాపార దృక్పథంతో కాకుండా నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారులకు సేవాలందించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి, ఎమ్మెల్యే క్రిష్ణ చైతన్య రెడ్డి అభిప్రా యపడ్డారు. కడప నగరంలో రేనోవేషన్ చేసిన హరిప్రియ లాడ్జ్ ను ప్రారం భించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం వ్యాపార రంగంలోకి ప్రవేశించి అత్యున్నతమైన సేవాలం దించిన హరిప్రియ రెస్టారెంట్ తో లాడ్జ్ గా పేరుగాం చిందన్నారు. కడపలో 3స్టార్ట్ సౌకర్యాలతో కూడిన లాడ్జ్ రెస్టారెంట్ కోసం ఎదురు చూస్తున్న తరు ణంలో ఈ లాడ్జ్ ను ఏర్పాటు చేశామ న్నారు.నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గతంలో ఏవిధమైన సేవలను అందించామో అంతకు రెట్టింపు స్థాయిలో సేవలు అందిచడం జరుగు తుందన్నారు.

## మానవత సేవలు విస్తృతం చేసేందుకు కృషి

**- ఛైర్మన్ బి. చక్రపాణిరెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవలు మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తామని ఆ సంస్థ ఛ్కెర్మన్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో మానవత మాసాంతర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల కాలం నుంచి మానవత ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సంస్థ ద్వారా చేసే కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. అలాగే గత నెలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం, మైగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు, ప్రాంతీయ ఛైర్మన్ చల్లా బాలాజీ, డా. రంగయ్య, మాజీ అధ్యక్షుడు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చి పాస్ట్రేట్ కమిటీ ఎన్నిక

**సెక్రటరీగా ఇమ్మరాజు విలియం బెనహర్, ట్రెజరర్ గా నాగరాసరి చెన్న రాయుడు**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణం లోని సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ పాస్ట్రేట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగాసెక్రటరీగా ఇమ్మరాజు విలియం బెనహర్, ట్రెజరర్ గా నాగదాసరి చెన్నరాయుడు లు ఎన్నికయ్యారు. బద్వేల్ పట్టణంలోని సిఎస్ఐ సెయింట్ పాల్స్ టౌన్ చర్చ్ నందు డీనరీ చైర్మన్ రెవ.వేల్పుల ప్రసాద్, ప్రెస్బిటర్ రెవ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాస్ట్రేట్ కమిటీ ఎన్నిక జరిగింది. 2025-28 ట్రైనియం కు గాను కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సెక్రటరీగా ఇమ్మరాజు విలియం బెనహర్, ట్రెజరర్ గా నాగదాసరి చెన్నరాయుడు, కౌన్సిల్ మెంబర్స్ గా జనరల్ విభాగం నుండి పెద్దీటి రవి సుధాకర్ బాబు, మహిళా విభాగం నుండి ఎ.మేరీ జయశీల, యూత్ విభాగం నుండి తంబకూరి రాజా లారెన్స్, డీనరీ కమిటీ సభ్యులుగా అల్లూరి సుధాకర్, వీరదాసరి వసుంధర పాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు జింకా శాంతమ్మ, సమ్మెట ఐజయ్య లు నామినేటెడ్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ఈ కమిటీ మూడు సంవత్సరాల కాలం పాటు కొనసాగుతుంది వారు తెలిపారు.ఈ సందర్భంగా



సెక్రటరీ విలియం బెనహర్, ట్రెజరర్ చెన్న రాయుడు లు మాట్లాడుతూ తమ పై విశ్వాసంతో తమ ప్యానెల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సిఎస్ఐ సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తమ కమిటీ ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధికి పాటుపడతామని, పారదర్శకంగా పాలన సాగిస్తామని తెలిపారు.

## విలువలతో కూడిన రాజకీయం రాంగోపాల్ రెడ్డి నైజం


**రాంగోపాల్ రెడ్డిని మరిన్ని పదవులు వరించాలి**

**రాంగోపాల్ రెడ్డికి అభినందనలు తెలిపిన జ్ఞానేశ్వర్ నాయుడు**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** విలువలతో కూడిన రాజకీయం నడ పడం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి నైజం అని రానున్న కాలం లో మరిన్ని పదవులు ఆయనకు చేరువవుతాయని టిడిపి నాయకుడు జ్ఞానే శ్వర్ నాయుడు పేర్కొన్నారు. నైతిక విలువలు కమిటీ చైర్మన్ గా నియా మకం కావడం పట్ల రాం గోపాల్ రెడ్డికి జ్ఞానేశ్వర్ నాయుడు అభినం దనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు యువ నాయకుడు లోకేష్ ఆలోచనలను అందిపుచ్చుకొని విలువలతో కూడిన రాజకీయాన్ని ప్రదర్శిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర పోషిస్తూ ప్రజలకు చేరువవుతున్న రాంగోపాల్ రెడ్డికి నైతిక విలువల కమిటీ చైర్మన్గా నియామకం కావడం మంచి పరిణామం అని రానున్న కాలంలో తెలుగు దేశం పార్టీలో మరిన్ని పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## నటుడు దావూద్‌ని సన్మానించిన సాహితీవేత్త జింకా సుబ్రహ్మణ్యం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణానికి చెందిన ప్రముఖ సినిమా మరియు టీవీ నటులు దావూద్ ఆదివారం స్వస్థలం కు ప్రొద్దుటూరు వచ్చారు. సుప్రసిద్ధ సాహితీ వేత్త, సన్మాన, అవార్డుల గ్రహీత జింక సుబ్రహ్మణ్యంని ఆయన స్వగృహం నందు మర్యాద పూర్వకం గా కలిశారు. జింకా సుబ్రహ్మణ్యం సినిమా ముచ్చట్లు, దావూద్ద భవిష్యత్తు ప్రాజెక్ట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.జింక సుబ్రహ్మణ్యం దావూద్ ని మనస్ఫూర్తిగా అభినం దనలు తెలిపారు. దావూద్ ఉన్నతిని కోరుకుంటున్నట్టు తెలిపారు. దావూద్ ని శాలువ కప్పి జింక చిరు సత్కారం చేశారు.

## జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

**40 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక**




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో స్త్రీ పురుషులకు జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయని భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై అహమర్ భాష తెలిపారు. ఇందులో జిల్లా నలుమూలల నుండి 200 మంది క్రీడాకారులు పాల్గొనగా వీరికి 100, 200, 400, 800 మీటర్ల లాంగ్ జంప్, జావెలిన్ త్రో, షాట్ పుట్ మరియు హై జంప్ ఈవెంట్స్ లో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రశంస పత్రములు అందించారు. ఈ క్రీడలలో రాష్ట్ర స్థాయి క్రీడలకు 40 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని అహమర్ బాష తెలిపారు. వీరు ఆగస్టు నెల 9,10,11 తేదీలలో బాపట్లలో జరగబోయే ఏపీ స్టేట్ జూనియర్అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా తరుపు ప్రాతినిథ్యం వహిస్తారని వివరించారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ భాష, శివారెడ్డి, సుబ్బయ్య, ఎర్రన్న, శంకర్, భాషా, నాగేశ్వరరావు, ఖాదర్ రెడ్డి, దిలీప్, కోచ్ వివేకానంద రెడ్డి, సీనియర్ క్రీడాకారులు రబ్బాని, భార్గవ్ సహకరించగా, వారందరికీ నిర్వాహకులు మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

# ముగిసిన శిక్షణ శిబిరం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని గోపవరం గ్రామంలో వున్న శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో సుస్థిర గ్రామీణ జీవనోపాధిలో పాడి పరిశ్రమ యొక్క అవశ్యకత అనే అంశంపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగిసింది. పశుపోషణ విభాగం నుంచి డాక్టర్ రాజ కిషోర్ ఈ కార్యక్రమాన్ని హైదరాబాదు లోని ఐసీఏఆర్ వారి అనుబంధ సంస్థ అయిన నార్మ్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ రవి కుమార్ హాజరై ఇందులో విద్యార్థులు, రైతులు వివిధ వయసుల ఔత్సాహిక వ్యాపార వేత్తలు పాల్గొని ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు అందరిని అభినందించారు. తదుపరి విశ్వ విద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ శోభామణి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా స్ఫూర్తి పొంది యువ వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆశించారు. కడప జిల్లా పశుసంవర్ధక సంయుక్త సంచాలకులు, డాక్టర్ శారదమ్మ ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహనతో వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. తదుపరి రిటైర్డ్ ఇండియన్ బ్యాంకు ఏజీఎం కృష్ణా రెడ్డి ఏసీఏబిసి పథకం గురించి, అలాగే రైతులు బ్యాంకులో లోను పొందడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. తదుపరి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ ఈ శిక్షణలో పాల్గొన్న వారందరికీ కళాశాల మరియు వారి బృందం అన్నివేళలా ఫోన్ ద్వారా అందుబాటులో ఉంటారని పశువుల పెంపకంలో సందేహాలను నివృత్తి చేస్తారని తెలియజేశారు, శిక్షణ కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ రాజ కిషోర్ సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి విచ్చేసి ఐదు రోజులు ఇక్కడే ఉండి ఈ శిక్షణను సద్వినియోగం చేసుకున్నటువంటి ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు అలాగే అందరికీ సర్టిఫికెట్లను అందించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కొందరు యువ వ్యాపారవేత్తలు మాట్లాడుతూ ఈ కళాశాలలోని అధ్యాపక బృందం అలాగే పులివెందులకు జరిగిన క్షేత్ర పర్యటన లో ఏపీ కార్లలోని స్టాఫ్ వీళ్ళందరూ ఇచ్చినటువంటి భోధనలతో వారికి పశువుల పెంపకం పైన చాలా సందేహాలు నివృత్తి అయ్యాయని ఈ రంగంలో మంచి లాభాలను ఆర్జించగలమని నమ్మకం కలిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విజయవాడ, బద్వేలు, ప్రొద్దుటూరు, కదిరి అనంతపురం, జమ్మలమడుగు, మైలవరం ప్రాంతాల నుంచి 45 మంది యువ రైతులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ త్రివేణి, డాక్టర్ చరిత, డాక్టర్ ప్రశాంత్ ఇతర అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్జీవో ఉద్యోగులు ఆరోగ్యం పై దృష్టి సారించాలి

– ఏపీ ఎన్జీవో అధ్యక్షులు కె.జె. రఘురామిరెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : ఎన్జీవో ఉద్యోగులు ఆరోగ్యం పై దృష్టి సారించాలని ఏపీ ఎన్జీవో అధ్యక్షులు కె.జె. రఘురామిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో ఏపీ ఎన్జీవో హోంలో శ్రీశ్రీ హోలీస్టిక్ ఆసుపత్రి వారితో ఉచిత వ్కెద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 156 మంది ఉద్యోగులకు బిపి, షుగర్, గుండెకు సంబంధించిన ఈసిజి, 2డి ఎకో పరీక్షలు చేయడమే కాకుండా ప్రతి ఒక్కరిని ముగ్గురు డాక్టర్ లు పరీక్షించారు. పలువురికి బిపి, షుగర్ ఉన్నట్లు గుర్తించారు. అలాంటి వారు అందరికి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ రాజశేఖర్ వర్మ, డాక్టర్ బి.ఎల్.ఎన్. రెడ్డి, డాక్టర్ నాగ శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నరసింహారావు, పిఆర్ఓ ప్రతాప్, మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్జీవో అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఉద్యోగులు ఫిజికల్ వర్క్ బదులు కొత్తగా అనేక రకాల యాప్స్ పెట్టడంతో మానసికంగా చాలా ఆందోళనకు గురై కొంత మంది చనిపోవడం జరిగిందని, కావున ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యో గుల కోరిక మేరకు ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని తెలిపారు. క్యాంప్ లో పాల్గొన్న తాలూకా పరిధిలోని ఉద్యోగులందరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే డాక్టర్ లు, వ్కెద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## అధిక ధరలకు అమ్ముతున్న యూరియా పట్టించుకోని అధికారులు

ఒక ఎకరాకు మూడు బస్తాలు యూరియా ప్రభుత్వమే ఇవ్వాలి

– సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : అధిక ధరలకు యూరియా అమ్ముతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ యూరియా ఒక్కొక్క బస్తాపై 100 రూపాయలు పైన వసూలు చేస్తున్నారని 47 కేజీలు బస్తా360 రూపాయలు అమ్మాల్సిన యూరియా 470 కి పైగాఅమ్ముతున్నారని ఈ విషయం అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫర్టిలైజర్ షాపుల దగ్గరికి యూరియా కొరకు పోతే ఒక బస్తా కూడా లేదు అని చెప్పి ఎక్కువ ధర కైతే ఇస్తున్నారు రైతులు సరైనటువంటి పంటలు లేక గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటా ఉంటే ఈ పార్టిలైజర్స్ షాపులు మాత్రం కోట్లు గడించి రైతులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. నాసిరకం విత్తనాలు ఇచ్చి అవి మొలకరాక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు నీళ్ల మందులు ఒక్కో లీటరు వేల రూపాయలు పెట్టి కొని పైర్లు వేస్తా ఉంటే పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని అన్నారు. నాసిరకం విత్తనాలు డూప్లికేట్ నీళ్ల మందులు యూరియాఅధిక ధరలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని అన్నారు. ఒక ఎకరాకు మూడు బస్తాలు యూరియా అవసరమవుతుందని కానీ ప్రభుత్వం ఒక బస్తా ఇచ్చి చేతులు దులుపుకుంటా ఉందని అన్నారు. ప్రభుత్వమే మూడు బస్తాలు యూరియా ఇవ్వాలని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లోరవితేజ చెన్నారెడ్డి మహబూబాషా పాల్గొన్నారు.



## వావ్ కిడ్స్ స్కూల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక హౌసింగ్ బోర్డు లో ఏర్పాటు చేసిన వావ్ కిడ్స్ ప్రాంచైజీని ఆదివారం మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, టిడిపి నాయకులు బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, చల్లా రాజ గోపాల్ యాదవ్ కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు చక్కటి ఆవరణంలో పిల్లలకు ఆడుకునేందుకు కూడా మంచి వసతులను ఏర్పాటు చేశారని కొని యా డారు. అనంతరం ప్రాంచైజీ కరస్పాండెంట్ భీమనబోయిన నరేష్ మాట్లాడు తూ అధునాతన సౌకర్యాలతో ఇంటిని తలపించే వాతావరణంలో ఈ వావ్ కిడ్స్ స్కూల్ ఏర్పాటు చేశామని, పిల్లలను ప్లే స్కూల్ లో చేర్చే ఆలో చనలో వున్న తల్లిదండ్రులు ఒకసారి ఇక్కడికి విచ్చేసి పరిశీలించాలని వివరించారు. కార్యక్రమంలో ప్రాంచైజీ ఫ్యాకల్టీ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## రాతి శిల్పాల్లో దాగి ఉన్న రహస్యం

ధన్వంతరి వైద్యుడు అని తెలిపే కుడ్య శిల్పం

పుష్పగిరిలో ధన్వంతరికి దర్శనమిచ్చిన శ్రీ వైద్యనాథ స్వామి

రచయిత చరిత్ర కారుడు బొమ్మిశెట్టి రమేష్



వల్లూరు మేజర్‌న్యూస్ : రెండవ దక్షిణ కాశీలో పుష్పగిరిఆలయా గోడలపై దాగి ఉన్న రాతిచిత్రాలు ఆధారంగా కామాక్షి సమేత వైద్యనాధీశ్వరుడు ధన్వంతరికి దర్శనం ఇచ్చినట్లుగా తెలుపుతున్నాయని మైదుకూరు కు చెందిన రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం తెలిపారు పుష్పగిరి శ్రీ వైద్యనాథ స్వామి ఆలయంలోని స్వామివారి విగ్రహం ఎదురుగా గోడపై ధన్వంతరివైద్యుడేనని తెలిపే విధంగా శిల్పం ఉందన్నారు ధన్వంతరిఅంటే దేవతలకు వైద్యుడని అర్థమఅన్నారు పాలసముద్రాన్ని దేవతలు రాక్షసులు వాసుకి(సర్పరాజు)ని తాడుగా చేసుకుని చిలకగా మొదట వచ్చిన హాలాహలాన్ని ఆ పరమేశ్వరుడు మింగగా తర్వాత ఐరావతం,లక్ష్మీ, కామధేనువు,పారిజాతం అప్సరసలు, ధన్వంతరి (సాక్షాత్తువిష్ణు రూపం) ఉద్భవించాయన్నారు ధన్వంతరి ఉద్భవించినప్పుడు ఆయన ఒక చేతిలో అమృత కలశం మరొక చేతిలో ఆయుర్వేద పుస్తకం ఇంకొక చేతిలో శంఖం మరొక చేతిలో పుష్పం పట్టుకొని ఉంటారని ఆయన తెలిపారు పుష్పగిరిలో దేవతల వైద్యుడు అయిన ధన్వంతరి ఆ పరమేశ్వరునికి తపస్సు చేశాడని వివరించారు ఆ దేవదేవుడు ధన్వంతరి తపస్సుకు మిర్చి వైద్యనాథుడిగా దర్శనమిచ్చాడన్నారు ఆయుర్వేద వైద్యాన్ని ప్రచారం చేసి వన ఔషధ రహస్యాలను ప్రజలకు తెలపాలని ఆదేశం ఇచ్చాడని చెబుతోంది ధన్వంతరిఆ శంకరుని తనకోసం ఇక్కడ కొలువై ఉండమని పార్టించాడని చరిత్ర ఆధారంగా తెలుస్తుంది అన్నారు ఆ నీలకంఠుడు లింగరూపం దాల్చి పుష్పగిరిలో కొలువై శ్రీ వైద్యనాథేశ్వర స్వామిగా వెలుగొందారన్నారు పుష్పగిరి శ్రీ వైద్యనాథ స్వామి ఆలయంలో స్వామి విగ్రహానికి ఎదురుగా నంది విగ్రహం లేదన్నారు ఈ విగ్రహం శ్రీ వైద్యనాథ స్వామి విగ్రహం కింద ఉందని ప్రధాన అర్చకులు రాజేష్, వారి పెద్దలు చెబుతున్నారని వెల్లడించారు దీనిపై విస్తృతమైన పరిశోధనలు జరగాల్సి ఉందన్నారు శ్రీ వైద్య నాథ స్వామి లింగానికి ఎదురుగా ఉన్న మండపంలోని గోడపై ధన్వం తరి వారి శిష్య యోగులను ఆనాటి శిల్పులు అద్భుతంగా చెక్కారని రచ యిత చెప్పారు ఈ శిల్పం మధ్యలో ధన్వంతరి పార్శ్వ భాగాలలో శిష్య యో గులు ఉన్నారన్నారు ధన్వంతరి పద్మాసనం వేసి కూర్చున్నట్లుగా చేతులు ఒక దానికి ఒకటి దగ్గరగా పట్టుకున్నట్లుగా చేతులకు కడియాలు ధరించి ఉన్నా రని వివరించారు సాక్షాత్తు విష్ణు రూపమని చెప్పటానికి ఆనాటి శిల్పులు ధన్వంతరిపైన మూడు నామాల(విష్ణు నామాల)ను చిత్రీకరించడం సజీవ సాక్ష్యం అన్నారు పార్శ్వ భాగాలలోని శిష్య యోగులు వారి కేశాలను ఎడవ ఎవైపుకు చేతులను జోడించి నమస్కరిస్తున్నట్లు కాళ్లు వెనుకకు వంచి కూర్చున్నట్లుగా చిత్రీకరించడం ఆనాటి శిల్పుల నైపుణ్యానికి నిదర్శనం అన్నారు.

## తంగేడు పల్లెలో పోలీసులు విస్తృత తనిఖీలు

బెల్ట్ షాపుపై పోలీసుల దాడి – 40 మద్యం బాటిల్లు స్వాధీనం – బెల్ట్ షాప్ నిర్వాహకుడు అరెస్ట్

బద్వేల్ ( బి కోడూరు) మేజర్‌న్యూస్ : ఈ కోడూరు మండలం తంగేడు పల్లె గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా సమయపాలన లేకుండామద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో బి కోడూరు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు బి కోడూరు మండలం తంగేడు పల్లె గ్రామంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టగా అనధికారికంగా బద్వేల్ పట్టణము నుంచి వైన్ షాప్ వద్ద కొనుగోలు చేసి బెల్ట్ షాప్ నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు తెలిపినట్లు సమాచారం. బెల్ట్ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న నిర్వాహకుడి వద్ద 40మద్యం బాటిల్లు స్వాధీనపరచుకొని అరెస్టు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయం పై సూర్య నేటి దినపత్రిక ఇంచార్జ్ బి కోడూర్ ఎస్సై వివరాలు తెలుసుకొనేందుకు ఫోన్లో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## టమాటా తినడంవల్ల కలిగే ఉపయోగాలు ఊహించలేనంత లాభం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కూరగాయల్లో ఎక్కువగా వాడేది టమాటా. ఇది లేకుండా ఏ కూర తయారుకాదంటే అతిశయోక్తి కాదు. మొన్నటివరకు దేశవ్యాప్తంగా టమాటా ధరలు మండిపోయిన సంగతి తెలిసిందే. తాజాగా ధరలు తగ్గికిలో రూ.10కు చేరుకున్నాయి. టమాటాల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ కే. విటమిన్ 6, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, రాగి, ఫైబర్స్, ప్రొటీన్, లైకోపీన్ వంటి సేంద్రీయ సమ్మేళనాలు ఉంటాయి. టమాటాను ప్రతిరోజు తినడంవల్ల ఎన్నో రోగాల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. టమాటాల్లో ఉండే లైకోపీన్ గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే జీర్ణ సమస్యలు పరిష్కారమవుతాయి. వీటిల్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. మలబద్ధకం, విరేచనాలను ఇవి నివారిస్తాయి. లుటిన్, లైకోపీన్ వంటి ప్రధానమైన కెరోటినాయిడ్లు టమాటాల్లో ఎక్కువగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే టమాటాలను రెగ్యులర్ గాతీసుకోవాలి. దీనివల్ల కళ్లు ఎంతో ఆరోగ్యంగా ఉంటాయి. టమాటాను ప్రతిరోజు తీసు కోవడంవల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. మాలిక్యులర్ క్యాన్సర్ రీసెర్చి జర్నల్ లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం ఇందులో ఉండే బీటాకెరోటిన్ తీసుకోవడంవల్ల ప్రొస్టేట్ క్యాన్సర్ కణితిని పెరగకుండా నిరోధిస్తుంది.

## పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబు, ఎన్టీఆర్

### టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి
### ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** సామాజిక పెన్షన్ లను పెంచిన ఘనత అప్పటి దివంగత ఎన్టీఆర్, ఇప్పటి ఏపి సిఎం చంద్రబాబు తోనే సాధ్యమని టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది కూటమి పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, అందుకు అనుగుణంగా ఏపి సిఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అలాగే నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంఛార్జి బిటెక్ రవి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, నాయకులు మహమ్మద్, దక్కారమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముద్దం వారి పల్లె గ్రామానికి చెందిన సగిలి సర్వేశ్వరరావు భార్య వేళాంగిణి ఫిర్యాదు మేరకు సగిలి శశికళ 17 సం అనే మహిళ అదృశ్యమైందని కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి కేసు నమోదు వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా కొమరోలు మండలం రెడ్డి చర్ల గ్రామానికి చెందిన స గిలి శశికళ 17 స వాళ్ళ అమ్మమ్మ బాబుగా లేదని ముద్దంవారిపల్లెకు పోయి వస్తానని చెప్పి వాళ్ళ అమ్మమ్మ దగ్గర ఉండి మూడు రోజుల తర్వాత ఇంటికి వెళ్తానని చెప్పి రెడ్డిచర్లకు వెళ్లకుండా ఎక్కడికి వెళ్ళిందో తెలియక చుట్టుపక్కల వెతికి చూశారు కనపడకపోవడంతో తల్లి వేళాంగిణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారని కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతి తెలిపారు ఎవరైనా ఆచూకీ తెలిస్తే కలసపాడు పోలీసులు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు

# ప్రభుత్వాలకు ఉద్యోగుల సంక్షేమం పట్టదా?

### ఎస్టీయు రాష్ట్ర నాయకులు పి.రమణారెడ్డి,యు.సుబ్రమణ్యం





**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలేవైనా, పాలకులు ఎవరైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని విస్మరించి, ఇబ్బందులకు గురిచేడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పోరుమామిళ్ల లోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి,సుబ్రమణ్యంలు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వ విధానాలే నేటి ప్రభుత్వం కూడా అవలంబిస్తుందన్నారు. నిత్యావసరాల ధరలు,వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు, పెళ్లిల్లు తదితర ఖర్చులు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తుంటే, డి.ఎలు కానీ, మధ్యంతరభృతి కానీ,పీఆర్సీ కానీ,బకాయిల చెల్లింపులు కానీ,పదవీవిరమణ ప్రయోజనాలు కానీ చెల్లించకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పన్నెండవ పీఆర్సీ కమిటీని నియమించి, 30శాతం ఐఆర్ ను ప్రకటించాలన్నారు. పదవీవిరమణ చెందిన ఉద్యోగులు వేయికళ్లతో ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న పెన్షన్ బెనిఫిట్స్ ను చెల్లించాలన్నారు. ఇక ఉపాధ్యాయుల విషయానికొస్తే బదిలీలు,పదోన్నతులు జరిగి రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకూ వారిలో చాలా మందికి పొజిషన్ ఐడీలు లేవనే కారణంతో జీతాలు చెల్లించడం లేదన్నారు.రెండు నెలలుగా జీతాలు లేకపోతే సగటు ఉద్యోగి ఎలా ఇబ్బందులు పడతారో ఆలోచన చేయడం లేదన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ, ఖజానాశాఖ,ఆర్థికశాఖల మధ్య సమన్వయ లోపం,నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేస్తామని ఒకవైపు చెబుతూనే,మరొక వైపు పలు రకాల యాప్ లు,ఆన్ లైన్ నమోదులు,ఆన్ లైన్ శిక్షణలు,రిపోర్టుల తయారీ తదితర బోధనేతర పనులతో ఉపాధ్యాయుల బోధనాసమయాన్ని హరించి వేస్తున్నారన్నారు.ఇదే విధానం కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పడిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ .చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకుడు వాకా చంద్రశేఖర్, జిల్లానాయకులు జి.శ్రీనివాసులు,, రామక్రిష్ణారెడ్డి,,మండల నాయకులు పుల్లయ్య, వెంకటరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా, జనసేన మధ్య మతవిద్వేషాలు బహిర్గతమయ్యాయి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా మతోన్మాద ప్రాంతంగా మార్చే కుట్రలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అ 'జెండా' పార్టీ భారతీయ జనతా పార్టీ సమ్మిళిత మత ఉన్మాదాన్ని చిత్ర రూపంలో తీసిన హరిహర వీరమల్లు పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలో ఆదివారం ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజ్యాంగ బాధ్యతలను కూడా ఉల్లంఘిస్తు సదరు చిత్రాన్ని తెరకెక్కించిన దురుద్దేశం బహిర్గతమైందన్నారు. ఉత్తరప్రదేశ్లో జరుగుతున్న మతోన్మాదం, మారణకాండను కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజ్వరిల్లింపజేసేందుకు జరిగిన కుట్రగా దీన్ని అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి మత దురహంకార , హేయమైన ప్రచారంలో భాగంగా ఔరంగజేబును, ముస్లింలను లక్ష్యంగా చేసుకుని మత విద్వేషాన్ని రెచ్చగొట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దీనికి ప్రధాన కారకుడైన పవన్ కళ్యాణ్ పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. భారతదేశ చరిత్రను పూర్తిగా వక్రీకరించి నందుకు ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటుగా చిత్ర నిర్మాత, దర్శకులు జాతీయ నేరానికి పాల్పడ్డారని ఆరోపించారు. సినిమాలో నటించిన పవన్ కళ్యాణ్, చిత్ర నిర్మాత, దర్శకులు కథ రచయితలను చట్టప్రకారం ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. హరిహర వీరమల్లు 1315 లో చనిపోయినట్లు చరిత్ర చెబుతుండగా, 16వ శతాబ్దంలో ఔరంగజేబు జన్మించి తదుపరి పాలన చేసినట్లు చారిత్రక ఆధారాలున్నాయన్నారు. అయితే ఔరంగజేబును విలన్ గా చూపిస్తూ ఆర్ఎస్ఎస్,బిజెపి మత విద్వేష అజెండాను చిత్రంగా రూపొందించిన పవన్ కళ్యాణ్‌ను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ ప్రచారకర్‌లా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ చిత్ర ప్రదర్శన వెంటనే నిలిపివేయాలని లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముస్లిం మనోభావాలను దెబ్బతీసినందున పవన్ కళ్యాణ్ లాంటి బాధ్యత కలిగిన రాజకీయ నాయకుడు ఇలాంటివి పునరావృతం కాకుండా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు



## మహాకూటమి ప్రజలను మహా మోసం చేసింది

### కలసపాడు మండల వైఎస్సార్ సీపీ నాయకులు

**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెండ్లిమర్రి, పిడుగుపల్లి గ్రామాలలో ప్రజలతో మమైకం. మహాకూటమి ప్రజలను మహా మోసం చేసిందని కలసపాడు మండల వైఎస్ఆర్పిపి నాయకులు సగిలి సుదర్శన్, అంకన గురివిరెడ్డి, సుధా రామకృష్ణారెడ్డి, చిత్తా రాజశేఖర్ రెడ్డిలో తెలిపారు. ఆదివారం కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి, పిడుగుపల్లి గ్రామాలలో చంద్రబాబు మేనిఫెస్టో పై వారు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాకూటమి ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి, పథకాల అమలు చేయకుండా ప్రజలను మోసగించిందన్నారు. ప్రజలను మోసగించిన ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో గద్దె దింపాలని వారు ప్రజలను కోరారు. సందర్భంగా ఒక్కొక్క కుటుంబం చంద్రబాబు ఇచ్చిన అబద్ధ హామీల వల్ల ఎంత నష్టపోయింది. సర్వేలు నిర్వహించి వారికి తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అన్నారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, కలసపాడు వైసిపి నాయకులు రాంబాబు, మహానంది పల్లె మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, భాస్కర్ రెడ్డి, దిగువపల్లె సింగరయ్య, తంబళ్లపల్లె అంకిరెడ్డి, తెల్లపాడు ఎంపీటీసీ నారాయణరెడ్డి, జయన్న, పెండ్లిమర్రి పంచాయతీకి చెందిన ముత్తుముల శ్రీరాములు రెడ్డి,నందు బ్రహ్మయ్య,వీరయ్య, నాగిరెడ్డి రాధాకృష్ణారెడ్డి, నాగిరెడ్డి నారాయణరెడ్డి, ముత్తుముల రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి చెన్నారెడ్డిపల్లికి చెందిన కొండావెంకట రెడ్డి, పీరయ్య, హుస్సేన్, దేవరాజు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

